కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 7 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 186, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


అమెరికాలోనూ బతుకమ్మకు

## అధికారిక గుర్తింపు

తెలంగాణ హెరిటేజ్ వీక్ పేరిట ప్రకటన

2





ఇంద్రకీలాద్రిపై

శరన్నవరాత్రి మహోత్సవాలు

అమ్మవారి సేవలో సినీప్రముఖులు



## మావోయిస్టు ముక్త్ భారత్‌కు డెడ్‌లైన్

### సీఎంలతో అమిత్ షా దిశానిర్దేశం

### హాజరు కానున్న చంద్రబాబు, రేవంత్

న్యూఢిల్లీ అక్టోబర్ 6 (నిఘా న్యూస్): డెడ్‌లైన్ 2026. లాస్ట్ ఇయర్, ఇదే టాపిక్ మీద కేంద్ర హెూం మంత్రి అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కేలండర్‌లో వన్ ఇయర్ తిరిగేసరికి డజన్ల సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. ముఖ్యంగా దండకారణ్యంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న అబూజ్‌మఢ్ లోకి చొరబడి మరీ నక్సల్స్‌ని లేపేస్తున్నాయి భద్రతా దళాలు. ఇక సోమవారం(అక్టోబర్ 7) మళ్లీ ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మీటింగ్ జరగనుంది. ఈసారి మావోయిస్టుల మీదకు ఏ వ్యూహంతో దూసుకెళ్లనుంది కేంద్రం అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది. మావోయిస్టుల అంతం, తమ పంతం అంటూ డేట్, టైమ్ ఫిక్స్ చేశారు అమిత్ షా. ఈ హై లెవెల్ మీటింగ్‌తో, అరణ్యకాండలో ఆఖరి పర్వం మొదలు పెట్టేందుకు సిద్ధమవుతున్నవారు. ఇదే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. మార్గ దర్శకత్వంలో ఆపరేషన్ కగార్ అప్రతిహతంగా కొనసాగుతోంది. అడవులను జల్లెడ పట్టేదెలా మావోయిస్ట్‌లకు ఫుల్‌స్టాప్ పెట్టేదెలా, దీనిపైనే హస్తిన కేంద్రంగా మంత్రాంగం సాగుతోంది. గత ఏడాది అక్టోబర్ ఆరో తేదీన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా టార్గెట్ ఫిక్స్ చేశారు. సరిగ్గా ఏడాది కల్లా భద్రతాబలగాలు ఈ టార్గెట్‌లో చాలావరకు రీచ్ అయ్యాయి. నక్సలిజం సమస్యపై కేంద్రం తాజాగా మరో సమావేశం నిర్వహిస్తోంది. వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు 2026 మార్చిని డెడ్‌లైన్‌గా పెట్టింది. అప్పటికల్లా మావోయిస్టులను పూర్తిగా తుడిచి పెట్టెయ్యలన్న

..మిగతా 2లో

మూసీ ప్రక్షాళనను...

# మేం అడ్డుకోము

మూసీ ప్రక్షాళనకు, మూసీని కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేలా చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదు. 40 ఏళ్ళక్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్ లలో ఇల్లు కట్టుకున్న పేదల అడ్డగోలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నాం.



### గతంలో కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేకపోయారు

హైడ్రాకు వ్యతిరేకం కాదంటూ

సీఎం రేవంత్ రెడ్డికి ఈటల లేఖ

పిడికెడు అక్రమ ఇళ్లను చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు

హైదరాబాదులో ఉన్న చెరువులన్నీ కాలుష్యంగా మారాయి

రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి

మీకేమీ అపరిమిత అధికారాలు లేవు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ ఈటల

హైదరాబాద్ అక్టోబర్ 6 (నిఘా న్యూస్) అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తిని నేను. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీని కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేలా చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదు. చెరువు కన్నతల్లి లాంటిది. కానీ హైదరాబాద్ లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులు, చేపలకు నిలయంలా లేదు. వాటి నుంచి తీవ్ర దుర్వాసన వస్తుంది. చుట్టుపక్కల ప్రజల రోగాలకు నిలయమైంది. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించండి. అది చేయకుండా 40 ఏళ్ళక్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్ లలో ఇల్లు కట్టుకున్న నిరుపేదప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నాం. బాధితులు గొల్లున ఏడుస్తున్నా, కాళ్లమీద పడ్డా.. వదిలిపెట్టడడంలేదు. వారు కడుపుకాలి మాట్లాడుతున్నారు. వారికి డబ్బులు ఇస్తే సరిపోదు. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు, ఇస్తున్న నోటీసులు ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి. మీకేమీ అపరిమిత అధికారాలు లేవు అని గుర్తుచేస్తున్నా. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే మేం అడ్డుకోం. పట్టాభూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకొని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గం. పిడికెడు అక్రమ ఇళ్లను

..మిగతా 2లో



## బకాసుర వధ అలంకారంలో తిరుమలేశుడు



### బకాసుర వధ అలంకారంలో తిరుమలేశుడు

తిరుపతి అక్టోబర్ 6 (నిఘా న్యూస్) శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు ఆదివారం రాత్రి మలయప్ప స్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి బకాసుర వధ అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు రాత్రి మలయప్పస్వామివారు ముత్యపు

..మిగతా 2లో

## నేడు మోడీతో బాబు భేటీ

విజయవాడ అక్టోబర్ 6 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖారురు అయ్యింది. సోమవారం, మంగళవారం రెండ్రోజుల పాటు దేశరాజధానిలో పర్యటించనున్నారు. ప్రధాని మోదీ సహా వివిధ శాఖల కేంద్రమంత్రులతో కీలక అంశాలపై సమావేశం కానున్నారు. సోమవారం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ప్రధాని

..మిగతా 2లో



మూసీ చుట్టూ...

## విపక్షాల క్యాట్ వాక్



ఎవరు అడ్డొచ్చినా మూసి ప్రక్షాళన ఆగేదే లే

వారం రోజులు మూసి ప్రజలతో ఉండండి

అప్పుడే వారి కష్టాలు తెలుస్తాయి

కొలువుల పండగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 6 (నిఘా న్యూస్): ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని మరోసారి తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. లండన్‌లో థేమ్స్.. అమెరికాలో హడ్సన్ రివర్. గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ తరహాలో మూసీని ప్రక్షాళన చేస్తానన్నారు. 'కొలువుల పండుగ' కార్యక్రమంలో 1,635 మందికి నియామక పత్రాలు అందించిన ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వారి హయాంలోనే నిర్మాణం కాబోతున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు గంగ, యుమున, సరస్వతి అనే పేర్లతో పాటు మూసీ పేరు కూడా పెట్టే విధంగా ఆ నదిని ప్రక్షాళన చేస్తానని

..మిగతా 2లో





## విశాఖలోకి లేడీ హనీ ట్రాప్

అందం, డ్రగ్స్ ఆ తర్వాత డబ్బు

విశాఖ హనీ ట్రాప్ కేసులో సంచలన విషయాలు

సమాజంలోని ప్రముఖులే లక్ష్యంగా

యువతి మోసాలు

2

ఎయిర్ షోలో

## అపశ్రుతి

తొక్కిసలాటలో నలుగురు దుర్మరణం

మెరీనా బీచ్‌లో నిర్వహించిన

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రదర్శన

దాదాపు 13లక్షల మందికిపైగా జనం

మెరీనా బీచ్‌కు హాజరు



చెన్నై అక్టోబర్ 6 (నిఘా న్యూస్) తమిళనాడు రాజధాని చెన్నై మెరీనా బీచ్‌లో నిర్వహించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ ప్రదర్శనలో అపశ్రుతి చోటు చేసుకున్నది. పెద్ద ఎత్తున ఎయిర్ షోకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకున్నది. దాంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 230 మందికి గాయపడ్డారు. క్షతగాత్రులకు మూడు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను శ్రీనివాసన్ (48), కార్తికేయన్ (34), జాన్ బాబు (56), దినేష్‌గా గుర్తించారు. ఐఏఎఫ్ 92 వార్షికోత్సవం సందర్భంగా ఎయిర్‌షోని ఏర్పాటు చేసింది. దాదాపు 13లక్షల మందికిపైగా జనం రైలు, మెట్రో, కార్లు, బస్సుల ద్వారా మెరీనా

..మిగతా 2లో

ఏపీలో వరద పరిహారం...

## అందని వారికి నేడు జమ



విజయవాడ అక్టోబర్ 6 (నిఘా న్యూస్) ఏపీలో వివిధ కారణాల వలన వరద పరిహారం అందని వారికి సోమవారం పరిహారం పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వరదల కారణంగా సుమారు నాలుగు లక్షల మంది ప్రభావితులయ్యారనే అంచనాతో ప్రభుత్వం వరద పరిహారం విడుదల చేసింది. మొత్తం రూ.602 కోట్లు విడుదల చేయగా

..మిగతా 2లో

ఈనెల 9న ఉపాధ్యాయులకు

## నియామక పత్రాలు

### తెలంగాణ సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్ అక్టోబర్ 6 (నిఘా న్యూస్) ఈ నెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. తొమ్మిదో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై

..మిగతా 2లో





# అమెరికాలోనూ బతుకమ్మకు అధికారిక గుర్తింపు

**తెలంగాణ హెరిటేజ్ వీక్ పేరిట ప్రకటన**

**హైదరాబాద్ అక్టోబర్ 6 (నిఘా న్యూస్)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఇక్కడి ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ. రంగురంగుల పూలనే దేవతలుగా భావించి పూజించే ఈ పండుగను ఏటా తొమ్మిది రోజుల పాటు సందడిగా నిర్వహించుకోవటం తెలిసిందే. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులూ గత పదేళ్లుగా ఈ పండుగకు వైభవంగా జరుపుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో తెలంగాణ వాసులు అధికంగా నివసించే న్యూయార్క్, న్యూ జెర్సీ, టెక్సాస్, చికాగో, నార్త్ కరోలినా, కాలిఫోర్నియా, వర్జినియా, ఒహాయో, జార్జియా ఫ్లోరిడా, మొదలకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనూ ఈ పండుగను ఏటికేడు మరింత సందడిగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.

### కొన్ని ప్రాంతాలలో అధికారిక గుర్తింపు

ఈ క్రమంలోనే తాజాగా అమెరికాలో మన బతుకమ్మ పండుగకు అరుదైన గుర్తింపు లభించింది. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తించి, వారోత్సవాలను ప్రకటించాయి. దీనిని అధికారికంగా బతుకమ్మ పండగ వారం, తెలంగాణ హెరిటేజ్ వీక్‌గా అమెరికాలోని నార్త్ కరోలినా, జార్జియా, చార్లెట్ నగరం, వర్జీనియా రాష్ట్రాలు తాజాగా ప్రకటించాయి. ఈ మేరకు ఆయా ప్రాంతాల మేయర్, గవర్నర్‌లు అధికార ప్రకటనలు విడుదల చేశారు. కాగా, బతుకమ్మకు గుర్తింపు రావడంపై తెలుగు ఎన్నారైలు సంతోషం వ్యక్తం చేశారు.



## మూసీ చుట్టూ... విపక్షాల క్యాట్ వాక్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకటించారు. రేవంత్‌రెడ్డి. ప్రాజెక్టుల కోసం ఇప్పటివరకూ రాష్ట్రంలో భూసేకరణ జరగలేదా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ప్రతిపక్షాలు తమ రాజకీయం కోసం ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిందన్న రేవంత్ మరో 10 వేల కోట్లు ఖర్చు చేసి..మూసీ బాధితులను ఆదుకోలేమా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల పదేళ్ల దోపిడీ బయటపడుతుందన్న భయంతోనే అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి. ఈటల రాజేందర్ పార్టీ మారినా ఇంకా బీఆర్ఎస్ పక్షానే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు మూసీ ఒడ్డున క్యాట్‌వాక్ చేయకుండా వారం రోజులు అక్కడే నివసిస్తే అక్కడి ప్రజల ఇబ్బందులు తెలుస్తాయని సూచించిన రేవంత్‌రెడ్డి. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? అని ప్రతి పక్షాలను ప్రశ్నించారు.సీఎం రేవంత్‌రెడ్డి. వీలైతే నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు.

## బకాసుర వధ అలంకారంలో తిరుమలేశుడు

**మొదటి పేజీ తరువాయి...**

పందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో పెద జీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్ పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనను మేం అడ్డుకోము

**మొదటి పేజీ తరువాయి...**

బూచీగా చూపి రూ. కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతు న్నారు. ఆర్‌బీ-ఎక్స్ అని రాస్తున్నారు. పనిగిరి కాలనీ, మారుతీ నగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్మెంట్స్ అన్నీ తిరిగివచ్చాం. మేం ప్రజల మధ్య ఉన్నాం. మీకు తిరిగి చూసే టైం లేదు. తిరిగి చూసి వారి ఆక్రందనాలను ఆవిష్కరించే మమ్మల్ని కాలకేయులుగా పోలుస్తున్నారు. ఇదేనా మీ భాష మీ సంస్కారం. బ్యూటిఫికేశన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తావా మూసీ ప్రక్షాళనకి మీ యాక్షన్ ప్లాన్ ఏంటి డీపీఆర్ ఉందా ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి రూ. కోట్లవిలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి రూ. 2 వేల కోట్లు, నమోగంగా ప్రాజెక్టుకు 12 ఏళ్లలో రూ. 22 వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు



అవుతున్నాయి? ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలి. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ నిర్ధారించకుండా కూల్చివేతలు ఎలా చేస్తారు?. పట్టా భూముల్లో ఇళ్లు కట్టుకున్నవారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారో చెప్పండి. మీరు చేస్తున్న పనులు హైదరాబాద్ భవిష్యత్తుని, అభివృద్ధిని ప్రశ్నార్థకంలో పడేస్తున్నాయి. స్టేజీల మీద ప్రకటనలు చేయడం కాకుండా.. నిర్ణయాధికారం ఉన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం పెడితే మేము ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాం. నా కొట్లాట రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న పేదల ఇళ్ళకోసమే. మీరు లక్షన్నర రూ. కోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా ? అంత బడ్జెట్ మతలబు ఏంటో తేలాల్సిఉంది. ఈ విషయాలపై స్పష్టత వచ్చే వరకు నా ప్రతిఘటన ఉంటుంది. పదవి ఉన్నా లేకున్నా నేను ప్రజల పక్షాన ఉండేవాడిని అని తెలంగాణ సమాజానికి తెలుసు అంటూ ఈటల ఆ లేఖలో పేర్కొన్నారు.

# విశాఖలోకి లేడీ హనీ ట్రాప్

**అందం, డ్రగ్స్ ఆ తర్వాత డబ్బు**

**విశాఖ హనీ ట్రాప్ కేసులో సంచలన విషయాలు**

**సమాజంలోని ప్రముఖులే లక్ష్యంగా యువతి మోసాలు**

**విశాఖపట్నం అక్టోబర్ 6 (నిఘా న్యూస్).** ప్రేమ, పెళ్లి, స్నేహం ముసుగులో మాయగాళ్లే కాదు కిలేడీలు వలపు వల విసురుతున్నారు. తమ మాటలు నమ్మి దగ్గరైన వారి బలహీనతలను అవకాశం చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ముందుగా మేసేజ్‌లతో ముగ్గులోకి దించుతారు. ఆ తర్వాత పర్సనల్‌గా కలుద్దామని చెబుతారు. టెంప్ట్ అయి ముందడుగు వేస్తే అందినకాడికి దోచేస్తారు. ఈ కోవలోకే విశాఖ ఘటన వెలుగులోకి రావడంతో ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు.వలపు వలపన్ని పలువురిని మోసం చేసిన ఘటనలో మాయలేడి జాయ్ జమీమాను విశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ ఘటనపై మీడియా సమావేశం నిర్వహించిన విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ కిలేడీ జమీమా ఎత్తుగడలతో పాటు ఇతర కీలక అంశాలను వెల్లడించారు. విదేశాల్లో స్థిరపడిన వారు, సమాజంలోని ప్రముఖులే లక్ష్యంగా నిందితురాలు మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని చెప్పారు.



### సామాజిక మాధ్యమాలే టార్గెట్

సామాజిక మాధ్యమాల వేదికగా అమాయకులను బుట్టలో వేసుకుంటున్నారని సీపీ శంఖబ్రత బాగ్చీపేర్కొన్నారు. ఈ జాయ్ హనీట్రాప్ వెనుక పెద్ద రాకెట్ ఉందని అనుమానిస్తున్నట్లు చెప్పారు. తొలుత అందమైన అమ్మాయి ఫొటోలతో యువకులకు ఎర వేస్తారని తెలిపారు. ఆ తర్వాత బాధితులను మత్తు పదార్థాలకు అలవాటు చేస్తారని వివరించారు. ఆ వ్యక్తులు మత్తులోకి జారుకున్న తర్వాత అమ్మాయితో సన్నిహితంగా ఉన్నట్లు ఫొటోలు తీస్తారని సీపీ శంఖబ్రత బాగ్చీ వెల్లడించారు. ముఠా ఆ ఫొటోలను బాధితులకు చూపించి బెదిరిస్తారని సీపీ శంఖబ్రత బాగ్చీ వివరించారు. తమకు అడిగినంతా నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తారని చెప్పారు. దీంతో బాధితులు పరువు పోతుందన్న భయంతో వారు డబ్బులు చెల్లిస్తారని పేర్కొన్నారు. జాయ్ హనీ ట్రాప్‌లో చాలా మంది చిక్కుకున్నారని తెలిపారు. గతంలోనూ ఇదే తరహాలో పలువురిని మోసగించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. కానీ వారు బయటకు రావడం లేదన్నారు. విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు జాయ్ జమీనా ఈ ముఠాతో చేతులు కలిపిందని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలియజేశారు. నిందితురాలిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.ఈ కేసుపై దర్యాప్తు ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఈ ముఠా ఇంకా ఎలాంటి నేరాలకు పాల్పడిందో ఆరా తీస్తున్నామని సీపీ శంఖబ్రత బాగ్చీ వెల్లడించారు.

## ఈనెల 9న ఉపాధ్యాయులకు నియామక పత్రాలు

**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆమె ఆదివారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ దాదాపు పదివేల మందికి పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని చెప్పారు. సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరినీ ఈ నెల తొమ్మిదో తేదీ మధ్యాహ్నం రెండు గంటలలోపే ఎల్బీ స్టేడియానికి చేరేలా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను హైదరాబాదుకు చేరవేయడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బస్సులో ఒక పోలీస్ కానిస్టేబుల్, సమన్వయ అధికారిని నియమించాలని సూచించారు. జిల్లా నుండి వచ్చే బస్సులకు వేదికకు సమీపంలోనే తగు పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులను స్టేడియం సమీపంలోనే దించే విధంగా చర్యలు చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్‌కు సూచించారు. నగరంలో వర్షం వచ్చే అవకాశం ఉన్నందున రెయిన్ ప్రూఫ్ షామియానా వేయాలని అన్నారు. ఈ ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. స్టేడియంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అంద చేసేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ షోలో అపశ్రుతి

**మొదటి పేజీ తరువాయి...**

బీచ్‌కు చేరుకున్నారు. భారీగా జనం వచ్చిన నేపథ్యంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ నమోదు చేశారు. ఎయిర్ షో ముగిసిన తర్వాత సందర్శకులు తిరిగి వెళ్తున్న సమయంలో పరిస్థితి అదుపు తప్పింది. భారీగా జనం తరలిరావడం, ఉక్కపోతతో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. తీవ్ర రద్దీతో పలువురు కిందపడిపోయారు. దాంతో పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గాయాలకు గురయ్యారు. లక్షలాది మంది తరలిరావడంతో వారిని అదుపు చేయడంతో ట్రాఫిక్ అధికారులు నియంత్రించలేకపోయారు. మెరీనా బీచ్‌లోని ముఖ్యమైన విస్తీర్ణంలో ఉన్న కామరాజ్ సలైలోని మద్రాస్ యూనివర్సిటీ క్యాంపస్‌లోకి పలువురు వెళ్లడంతో రద్దీ స్వల్పంగా తగ్గింది. అయితే, ఎయిర్ షో కోసం చెన్నైలోని మెరీనా బీచ్‌లో కనీసం 10 లక్షల మంది తరలివస్తారని అంచనా వేస్తున్నామని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి బీచ్‌కు జనం రావడం మొదలై.. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒకేసారి వెళ్లిపోవడం గందరగోళానికి దారి తీసిందని ఓ అధికారి తెలిపారు. దాదాపు 21 సంవత్సరాల తర్వాత చెన్నైలో ఎయిర్ షో నిర్వహించారు. కార్యక్రమానికి వైమానిక దళం, తమిళనాడు అధికారులు విస్తృత ప్రచారం కల్పించారు. పెద్ద ఎత్తున జనం తరలిరావడం.. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయకపోవడంతో జనం ఇబ్బందులకు గురయ్యారు. చాలామంది డీహైడ్రేషన్ బారినపడ్డారు. తాగేందుకు కనీసం నీళ్లు కూడా అందుబాటు లేవని.. నీటి కోసం కూడా వెళ్ల లేకపోయినట్లు పలువురు పేర్కొన్నారు. మరో వైపు చెన్నైలో పగటిపూట దాదాపు 36 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మరో వైపు మెట్రోల్లోనూ రద్దీ కనిపించింది. గవర్నమెంట్ ఎస్టేట్ మెట్రో స్టేషన్, చింతాద్రిపేట ఎంఆర్‌టీఎస్ స్టేషన్ తదితర రైల్వేస్టేషన్లలో రద్దీతో జనం ఇబ్బందులకు గురయ్యారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు

**అమ్మవారి సేవలో సినీప్రముఖులు**



**విజయవాడ అక్టోబర్ 6 (నిఘా న్యూస్)** ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. నాలుగో రోజు లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఆదివారం సెలవురోజు కావడంతో జగన్మాతను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం ప్రారంభమైన రద్దీ ఏ సమయంలోనూ తగ్గుముఖం పట్టలేదు. ఉచిత దర్శనాలు, వంద, మూడు వందల రూపాయల దర్శనాలతో సమానంగా ఐదు వందల రూపాయల దర్శనాలు, వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు కొనసాగడంతో ఇంద్రకీలాద్రి కిటకిటలాడింది. దీంతో స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు, ఈవో రామారావు దగ్గరుండి రూ.500ల టికెట్ కొనుగోలు చేసిన భక్తులను ముందుకు నడిపించాల్సి వచ్చింది. ఇందుకోసం అదనపు సిబ్బంది సేవలను కూడా వినియోగించారు. మరోవైపు క్యూలైన్లలో నుంచుని లలితా సహస్రనామ పారాయణాన్ని పఠిస్తూ భక్తులు అమ్మవారి సన్నిధిని చేరుకున్నారు. కోటిసూర్యుల ప్రకాశంతో సమానమైన కాంతి స్వరూపంతో చేతిలో పాశం, అంకుశం, చెరకు విల్లు, పూలబాణాలు ధరించిన జగన్మాత భక్తులను కటాక్షించారు. మరోవైపు దుర్గమ్మ దర్శనానికి సినీ ప్రముఖులు క్యూ కట్టారు. నిర్మాత దిల్‌రాజు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులను చల్లగా అనుగ్రహించే జగన్మాత సన్నిధికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బాలీవుడ్ సినీనటి కాదంబరీ జెత్వానీ కుటుంబ సమేతంగా పూజలు చేశారు. అంతరాలయంలోకి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని కాదంబరీ జెత్వానీ తెలిపారు. జగన్మాత అనుగ్రహంతో ప్రజలందరి కష్టాలు తీరి అంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంచి ఏర్పాట్లు చేసిందన్నారు. ఇతర ఆలయాలు కూడా ఉత్సవాల సమయంలో ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని కాదంబరీ జెత్వానీ ఆకాంక్షించారు. మరోవైపు గత మూడు రోజులూ ఎండలు దంచికొడుతున్నాయి. ఇవాళ కొంత వేడి తగ్గనా ఉక్కపోత అధికంగా ఉండడంతో భక్తులు అవస్థలు పడ్డారు. సాయంత్రానికి చిరుజల్లులు కురవడంతో కాస్త ఉపశమనం లభించింది.

## నేడు మోడీతో బాబు భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

మోదీతో సీఎం భేటీ కానున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం అవనున్నారు. మంగళవారం హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అవుతారు. బుడమేరు వరదలై నివేదిక ఇచ్చాక సీఎం చంద్రబాబు తొలిసారి ప్రధానిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రైల్వే జోన్, సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం, వరద నిధులపై చర్చ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలలో ఆటంకం లేకుండా చూడాలని సీఎం కోరనున్నట్లు సమాచారం. పోలవరం నిర్మాణానికి నిధుల విడుదలపైనా చర్చించే అవకాశం ఉంది. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్రానికి లాభం : చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్రానికి లాభం జరుగుతోందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని వెల్లడించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు సీఎం ఇప్పటికే ప్రకటించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వినుకొండ, పల్నాడు ప్రాంతాలు అభివృద్ధి చేయాలని సంకల్పించిందని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ, రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. వినుకొండ-గుంటూరు హైవేను 4 వరుసలుగా విస్తరిస్తామన్నారు. వినుకొండ-గుంటూరు 90 కి.మీ. రోడ్డుకు రూ.2,360 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు.

## ఏపీలో వరద పరిహారం... అందని వారికి నేడు జమ

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పటికే చాలా మందికి వారి బ్యాంకు ఖాతాల్లో పరిహారం మొత్తం జమైంది. అర్హులైన వారిలో ఇప్పటి వరకూ 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. మిగతా రెండు శాతం మందికి కూడా వివిధ కారణాలతో పరిహారం అందలేదని, వారికి సోమవారం అందిస్తామని అధికారులు తెలిపారు. మరోవైపు వరద బాధితులకు పరిహారం అందించేందుకు ఏపీ ప్రభుత్వం రూ.602 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అందులో రూ.18.69 కోట్లు మాత్రమే ప్రస్తుతం మిగిలి ఉంది. బ్యాంకు ఖాతాల అనుసంధానం సహా ఇతరత్రా సాంకేతిక కారణాలతో రెండు శాతం మంది.. అంటే 21,768 మంది బాధితులకు పరిహారం సొమ్ము జమ కాలేదు. ఈ నేపథ్యంలో వారి ఖాతాల్లో సోమవారం పరిహారం సొమ్ము జమచేస్తారు. ఈ బాధ్యతను ప్రభుత్వం స్థానిక కలెక్టర్లకు అప్పగించింది. 21,768 మంది బాధితుల్లో ఎన్టీఆర్ జిల్లాలో 15 వేలమంది, అల్లూరి జిల్లాలో 4,620 మంది సహా ఇతర జిల్లాలలో ఉన్నారు. వారికి జిల్లా అధికారులు బ్యాంకు అకౌంట్లలో డబ్బు జమ చేస్తారు. మరోవైపు విజయవాడ వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీగా నష్టం జరిగింది. ప్రాణనష్టంతో పాటుగా భారీ మొత్తంలో ఆస్తి, పంట నష్టం జరిగింది. ఇక వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బాధితులకు పరిహారం ప్యాకేజీ ప్రకటించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటూ వరదనీటిలో మునిగిపోయిన కుటుంబాలకు రూ.25 వేలు, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంటున్న వారికి రూ.10 వేలు చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే వరదల్లో చనిపోయిన కోళ్లు, పశువులుకు, వ్యాపారులకు సైతం పరిహారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఇప్పటికే అర్హులైన వారి జాబితాను ప్రదర్శించి వారి అకౌంట్లలోకి డబ్బులు జమచేశారు. తాజాగా ఆధార్ అనుసంధానం సహా ఇతరత్రా సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వారికి జమ చేస్తారు.

# మావోయిస్టు ముక్త్ భారత్‌కు డెడ్‌లైన్

**మొదటి పేజీ తరువాయి...**

లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది.

### నక్సల్స్ బాధిత రాష్ట్రాల సీఎంలతో భేటీకి చంద్రబాబు, రేవంత్

మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్రం కీలక సమావేశం నిర్వహించనుంది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భేటీ అవుతారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జారండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు అవుతున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక భేటీలో పాల్గొంటారు. డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, కేంద్ర బలగాల అధిపతులు%ౌ%ఈ భేటీకి హాజరవుతారు. మార్చి 2026 నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న కేంద్రం. ఈ మేరకు రాష్ట్రాలకు అవసరమైన సహాయాన్ని అందజేస్తోంది.

### 202మంది మావోయిస్టులు హతం

మావోయిస్టులపై పోరాటంలో రాష్ట్రాలకు సూచనలు, మార్గదర్శకాలు చేస్తోంది కేంద్రం. 2010తో పోల్చితే ఇప్పుడు మావోయిస్టు హింస 72 శాతం తగ్గిందని, మావోయిస్టుల హింస కారణంగా మరణించే వారి సంఖ్య కూడా 86 శాతం తగ్గిందని కేంద్ర హోం శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 723 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇక, పోలీసులు, భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్లలో 202 మంది మావోయిస్టులు హతమయ్యారు. మరో 812 మంది అరెస్ట్ అయ్యారు. ఇక మావోయిస్టుల ప్రభావిత జిల్లాల సంఖ్య సైతం 38కి తగ్గినట్టు కేంద్రం వెల్లడించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, మొబైల్ టవర్లు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రత్యేక అభివృద్ధి పథకాలు అమలు చేయడంతో పాటు..14,400 కి.మీ పొడవైన రోడ్ల నిర్మాణం, ఆరు వేల మొబైల్ టవర్ల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళుతోంది కేంద్రం.

### మావోయిస్టులను హడలెత్తిస్తున్న కోబ్రా దళాలు

1960వ దశకంలో బెంగాల్‌లో మొదలైన నక్సలిజం. ఆ తర్వాత దేశమంతటా వ్యాపించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెత్తుటేరులు పారించింది మావోయిస్టు ఉద్యమం. అయితే ఉమ్మడి ఏపీలో ఏర్పాటు చేసిన గ్రే హౌండ్స్ దళాలు.. మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, గ్రే హౌండ్స్ దళాల సమన్వయంతో మావోయిస్టులు చావు దెబ్బ తిన్నారు. వరుస ఎన్‌కౌంటర్లతో ఏపీ, తెలంగాణలో మావోయిస్టులు కనుమరుగైపోయారు. ఎక్కడో ఒకటి అర చోట్ల తప్ప మావోయిస్టుల ఉనికి కూడా కనిపించడం లేదు. ఈ గ్రే హౌండ్స్‌ని స్ఫూర్తిగా తీసుకున్న కేంద్రం. సీఆర్పీఎఫ్ దళాల నుంచి మెరికల్లాంటి జవాన్లను ఎంపిక చేసి కోబ్రా బెటాలియన్లను రూపొందించింది.

కోబ్రా బెటాలియన్ల సాయంతో చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార[illegible]ండ్, బెంగాల్ రాష్ట్రాలు ప్రస్తుతం మావోయిస్టులపై పోరు సాగిస్తున్నాయి. మొదట్లో ఎన్నో ఎదురుదెబ్బలు తిని, భారీ ప్రాణనష్టాలను చవిచూసిన ఈ దళాలు.. చివరకు విజయం సాధించాయి. గత కొన్నేళ్లలో మావోయిస్టులు ఈ ఎన్‌కౌంటర్ ఆపరేషన్లలో తీవ్రంగా నష్టపోయారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ అబూజ్‌మఢ్ అడవుల్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు పైచేయి సాధించడమే అంటున్నారు నిపుణులు.

### కూలిపోయిన అబూజ్‌మఢ్ కోట

ఒకప్పుడు ఖాకీలు దూరలేని కారడవి. సిఆర్పిఎఫ్ చేరుకోలేని చిట్టడవి. మావోయిస్టులకు పెట్టని కోట. అదే బస్తర్ దండకారణ్యం. అందులో ఎంత వెతికినా అంతుచిక్కని అబూజ్‌మఢ్ మహారణ్యం. ఒక్క ముక్కలో చెప్పాలంటే అది మావోయిస్టుల హెడ్‌క్వార్టర్స్. ఒకప్పుడు అక్కడ వాళ్లదే రాజ్యం. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఎర్రకోటలో ఖాకీ తుపాకులు గర్జిస్తున్నాయి. వరుస ఎన్‌కౌంటర్లతో అబూజ్‌మఢ్ నెత్తురోడుతోంది. బస్తర్ మే సవాల్ అంటూ మావోయిస్టులను వాళ్ల అడ్డాలోనే చాలెంజ్ చేసే స్థాయికి బలగాలు వచ్చాయి

### అరణ్యకాండలో ఆఖరి పర్వం

తాజాగా ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ దేశంలోనే రెండో పెద్ద ఎన్‌కౌంటర్. అబూజ్‌మఢ్ అడవుల్లో,దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో మావోయిస్టుల క్యాంప్‌పై, సాయుధ బలగాలు విరుచుకుపడ్డాయి. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకప్పుడు మావోయిస్టులకు పెట్టని కోట అబూజ్‌మఢ్ మహారణ్యం. 6 వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించి, దేశంలోనే అతి పెద్ద అరణ్యంగా పేరు తెచ్చుకుంది. భద్రతా దళాలు ఒకప్పుడు అబూజ్‌మఢ్‌లో అడుగు పెట్టలేకపోయేవి. ఇప్పుడు అదే అబూజ్‌మఢ్‌లో పైచేయి సాధించాయి బలగాలు. 8 నెలల వ్యవధిలో అబూజ్‌మఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 188 మంది నక్సల్స్ హతమయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వరుస ఎన్‌కౌంటర్లతో అబూజ్‌మఢ్‌పై బలగాలు పట్టు సాధించాయి. అరణ్యకాండలో ఆఖరి పర్వానికి తెర తీశాయి.

# ఎంఆర్ఆర్ కాలనీ లో నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**కాప్రా, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని ఎంఆర్ఆర్ కాలనీ లో నవరాత్రి ఉత్సవాలు జై దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆదివారం జరిగిన అమ్మ వారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, పలు కాలనీల సభ్యులు, మహిళలు పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరు మహేష్ గౌడ్, నాయకులు, జై దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిమిషాంభిక ఆలయంలో కాంగ్రెస్ నేతల పూజలు



**బోడుప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజున బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని మాత నిమిషాంభిక ఆలయంలో టి.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అశిస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ రమేష్ యాదవ్ కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ చీరాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దానగళ్ళ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ లో బతుకమ్మ ఉత్సవాలు



**మేడిపల్లి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళా సమైక్య మండల కార్యదర్శి సిహెచ్.మాధవి అధ్యక్షతన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుట ద్వారా పూల మొక్కల్ని పెంచడానికి అవకాశం కల్పించాలని, ప్లాస్టిక్ నిషేధించి జీవ పర్యావరణాన్ని, ప్రాణికి చోటు కల్పించాలని. పాలకులపై ధ్వజమెత్తారు. ఆడపడుచులు ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాల్సింది, పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరాధారణకు గురవుతుందన్నారు. మహిళలందరూ కలిసి బతుకమ్మ పండగ జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే.లక్ష్మి, సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, మేడిపల్లి మండలం అధ్యక్షులు జ్యోతి, నీలిమ, మహేశ్వరి, నర్సమ్మ, కమలమ్మ, యాదమ్మ ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు గుట్టలో.. లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు



**ఉప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన ఉన్న వెలుగు గుట్టలో కొలువు తీరిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మ వారు దేవీ శరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం అమ్మ వారు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మ వారికి పంచామృత అభిషేకము, షోడశ ద్రవ్యాలతో అభిషేకము, విశేష అలంకారము, సుహాసినులతో సామూహిక కుంకుమ అర్చనలు, 18 రకాల విశేషమైన మంగళ హారతులు భక్తుల సమక్షంలో జరిగినాయి. అనంతరం చండీ హెూమం విశేషంగా జరిగింది. అనంతరం అమ్మ వారి ఊంజల్ సేవ తీర్థప్రసాద వితరణ విశేషమైన భక్తుల నడుమ విశేషంగా జరిగినది. ఈ విశేష కార్యక్రమాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి, జన్ని రఘు,గొరిగే మల్లేష్, రుక్మపాల్ రెడ్డి విజయ్ కుమార్ సంతోష్, నవీన్ సూర్య ప్రకాష్ గీతాంజలి, లక్ష్మీ కవిత అత్యంత భక్తి శ్రద్ధ లతో పాల్గొన్నారు. అమ్మ వారు రేపు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం



**అంబర్ పేట, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీన అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న దసరా సమ్మేళనానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు కలిసి ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రతినిధులు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, గడ్డం లక్ష్మణ్ గౌడ్, కుచ్చులకంటి దుర్గాప్రసాద్, రెడ్డి, వై.శంకర్ గౌడ్, రంగంపల్లి రాజు, పంజాల గిరిధర్ గౌడ్, బింది మల్లికార్జున్ గౌడ్, కిషోర్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, శేఖర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ సమస్యలపై రోడ్డెక్కిన ప్రజలు

### హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పారిశుద్ధ్య కార్యక్రమం




**ఉప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ వాసులు ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ల నిర్లక్ష్యంపై భగాయత్ వాసులు నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. తమ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం ఉప్పల్ భగాయత్ పరిసరాల్లో వీధిదీపాలు లేకపోవడం, రోడ్లపై పూడికపడ్డ చెత్తను తరలించకపోవడం, శానిటేషన్ లోపాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీధుల్లో చెత్త పేరుకుపోయి, రాత్రివేళ యువకులు మద్యం బాటిళ్లను తాగి రోడ్లపై పడేస్తున్నారు. ఇలాంటి అనాగరిక వాతావరణం మహిళలకు భయాన్ని కలిగిస్తుంది. ఇటీవలి కాలంలో జరిగిన హత్యలు, అత్యాచార ఘటనల వల్ల స్థానిక మహిళలు రాత్రివేళ బయటికి రావడానికి భయపడుతున్నారు. ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూమి యజమానులు, అద్దెదారులు హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు తమ సమస్యలను హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులకు గుర్తు చేస్తూ, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, "జిహెచ్ఎంసి కనీసం డ్రైనేజీ వ్యవస్థ, శుభ్రత వంటి మౌలిక వసతులు కూడా అందించడంలో విఫలమవడంతో విపరీతమైన దోమలు వలన చిన్నపిల్లలకు డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు వ్యాపించడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇదే జిహెచ్ఎంసి వారు టాక్స్ ల కోసం అయితే ఇంటింటికి తిరిగి టాక్స్ లు వసూలు చేస్తున్నారు. వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ మౌలిక వసతులు కల్పించే దానిపై సగం శ్రద్ధ ఉంటే బాగుండేది అన్నారు. ఇప్పటికైనా హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి సమస్యలను గమనించి పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఇలాంటి నిరసనలు తీవ్ర రూపం దాలుస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, సుభాన్ రెడ్డి, బాసబత్తిని రాజేశం, సంగమేశ్వర్ రెడ్డి, కిషన్, సప్తగిరి రెడ్డి, నరసింహారెడ్డి, గణేష్, సాగర్, నరేంద్ర చౌదరి, ఆశిష్ రాజ్, సాయి, మించ కృష్ణ, శ్రీనివాస్, నవీన్, ఈశ్వర్, మహేష్ రెడ్డి, అదేవిధంగా భగాయత్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామప్ప కళాశాల డైరెక్టర్ కు జాతీయ పురస్కారం



హన్మకొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్): రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ ఐలీ కరుణాకర్ ను, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్ పి ఎల్ టి ఓ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభా వంతులైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో కృషి చేస్తున్నందుకు గాను ఈ సత్కారం అందుకున్నానని మీడియాకు తెలిపారు. ఈనెల 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం,15వ తేదీన భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ కింగ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని 20వ తేదీన గుంటూరులో జరిగే కార్యక్రమంలో నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంటున్నట్లు తెలిపారు. ఐలి కరుణాకర్ గౌడ్ బ్రిటన్ (లండన్)లో ఉన్నత విద్య ను పూర్తి చేసుకుని సామాజిక ఉద్యోగం(సోషల్ వర్కర్)గా చేస్తున్న సమయంలోనే అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సోషల్ వర్క్ అవార్డు అందుకున్నారు. 2016 సంవత్సరం నుండి వందలాది మంది విద్యార్థులను కేవలం ఇంటర్మీడియట్ విద్యార్హతతో వివిధ శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే కాకుండా,వాళ్ళ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పటు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీత కరుణాకర్ కు రామప్ప కళాశాల చైర్మన్ తేజస్విని, ఉపాధ్యాయ సిబ్బంది, టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునీల్ కుమార్ అభినందించారు.

# పెవిలియన్ గ్రౌండ్ లో అట్ల బతుకమ్మ సంబరాలు




**ఖమ్మం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని 45వ డివిజన్ కార్పోరేటర్ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగెం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పెవిలియన్ గ్రౌండ్ నందు 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు నడక సాదకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఈ పేరు చెబితేనే గుర్తొస్తుంది తెలంగాణ సాంస్కృతిక వైభవం. మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధం. సాంప్రదాయాలకు ప్రాధాన్యత నిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ. ప్రతి సంవత్సరం తెలంగాణ సాంప్రదాయాలకు చిహ్నంగా ఉన్న బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్, కోశాధికారి పిల్లి సుదర్శన్, సభ్యులు దామోదర్ రెడ్డి, మంద వెంకటేశ్వర్లు, నర్సింహారావు,విజయ్,హరి, గోవర్ధన్ రావు, కోటయ్య, భాస్కర్ రావు, మహిళలు బంద మంగ, మాజీ కార్పొరేటర్ బుర్రి ఇందిరా,పద్మ,కళ్యాణిరమాదేవి,ఉదయ లక్ష్మి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఉచిత వైద్య శిబిరం




**జవహర్ నగర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** పేద ప్రజల కోసం ఉచిత వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకు రావాలని జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ ఎన్ ఎన్ యాదగిరిరావు పిలుపునిచ్చారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఆర్ఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది వైద్య మందక అకాల మరణం చెందుతున్నారని వారి కోసం దాతలు ముందుకు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించి ప్రాణాలను ప్రాణాలను పరిరక్షించాలని ఆయన కోరారు. ఇప్పటికీ వాతావరణంలో అనేకమైనటువంటి మార్పులు జరిగి ప్రజలకు వాటిపై దుష్ఫలితాలు వస్తున్నాయని క్యాన్సర్ ,టీవీ, ఎయిడ్స్, షుగర్ ,బిపి, గుండెపోటు, తదితర వ్యాధులు ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణం బాగుంటేనే అందరూ బాగుంటారని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కుషాయిగూడ డివిజన్ ఏసిపి తాళ్లపల్లి మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది నాచారం కాలనీవాసులు ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు నాగేష్ పద్మారావు, నందు తదితరులు పాల్గొన్నారు.

# మహా గౌర అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు



**కాప్రా, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ నాగార్జున కాలనీ మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు వైభవంగా నిర్వహించారు. శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భవాని మాల వేసుకున్న వారితో పాటు, వందలాది మంది భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహా గౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ రేవంత్ రెడ్డి, సిహెచ్ మాదేష్, ఎం జస్వంత్, జి విక్రమ్, ఎం కార్తీక్, ఎస్ సాయికిరణ్, వి అంజన్, వి.సాయి, కే.సాయి, టి.ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కె.సంతోష్, ఎస్ మల్లారెడ్డి, ఎస్.నరసింహారెడ్డి, బి.శ్రీనివాస్, కే.రామ్మూర్తి చారి, ఎం.బాబు నాగ శ్రీనివాస్, డి.శశి వత్సల్, రాందాస్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**పెబ్బేరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బండమీది చెన్నయ్య తండ్రీ బాల్ రాం చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి ఆదివారం అభయ హస్తం ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అద్యక్షుడు కావలి చిన్నోడు,నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,మాజీ వార్డు మెంబర్ రాంపోగు ఆంజనేయులు, ఎండీ.సలీమ్, అస్కని భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో బిజేపీ సభ్యత్వం నమోదు ప్రారంభం

### మున్సిపల్ చైర్మన్ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని ఎస్సీ నగర్ రోడ్ నెంబర్ – లో ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి ఎండోమెంట్ సెల్ కన్వీనర్ బురజ సంతోషి ఆధ్వర్యంలో నాగారంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొనీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి రెడ్డి, రాయప్రోలు రాఘవ,నాగారం మున్సిపల్ జనరల్ సెక్రెటరీస్ రామక్కపేట రవీందర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి, నాయకులు శ్రీరాములు,మల్రెడ్డి సతీష్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరంగ పాణి,వినయ్ కుమార్,కాలనీ వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సుమారు 300 మంది మెంబర్ షిప్ లు తీసుకున్నట్లు తెలియజేశారు.

# కట్టమైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలు



**రామంతాపూర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రధాన రహదారిపై గల శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఘనంగా దసరా శరన్నవరాత్రులు కొనసాగు తున్నాయి. ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దసరా శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు ఆదివారం శ్రీ లలితా దేవి అవతారంలో రామంతపూర్ శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. లలితా దేవి విద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి. కుంకుమతో నిత్య పూజలు చేసే సువాసినులకు ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. శ్రీ చక్రానికి కుంకుమార్చన చేశారు. లలితా అష్టోత్తరంతో పూజించారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# చిలుకానగర్ లో పరమేశ్వర్ రెడ్డి పూజలు



**చిలుకానగర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో కావేరి నగర్, ద్వారకానగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆదివారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అమ్మవారికి పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో మండప నిర్వాహకులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 16.3 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



**నారాయణపేట, అక్టోంబ్సర్ 6 (నిఘా న్యూస్):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అబాంగాపూర్ గ్రామంలో శివ లీల మహిళకు చెందిన కిరాణా షాప్ లో 14 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన శెట్టి ఇంట్లో 2.3 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 16.3 క్వింటాళ్ల బియ్యంపట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి పంచనామానంతరం ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాముడు తెలిపారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలలో బిఎంసి డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో గంగపుత్ర సంఘం నాయకులు భక్తజనులు పాల్గొన్నారు.

*–బోడుప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

## మహాగౌరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అంబర్ పేట, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు శనివారం శ్రీ మహా గౌరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు.

## హైడ్రాకు చట్ట బద్ధత పట్ల హర్షం



**అంబర్ పేట, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** చెరువులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం "హైడ్రా" ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, దానికి చట్ట బద్ధత కోసం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ ను గవర్నర్ ఆమోదించడంపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం వ్యక్తం చేసింది. గవర్నర్ లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేసి ఆర్డినేన్స్ ఆమోదం నేపథ్యంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్పీహెచ్ రంగయ్య ఆదివారం బాగ్ లింగంపల్లిలో మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా పర్యావరణ ఉద్యమకారులు, ప్రేమికులు ఆశించిన చెరువుల సంరక్షణకు రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా తీసుకురావడం అత్యంత సంతోషకరమన్నారు. మానవ జీవనాన్ని నిర్దేశించే ప్రకృతి చెరువుల దురాక్రమణతో మనుగడ కోల్పోయే ప్రమాదం నెలకొందన్నారు. దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ఆపే ప్రయత్నం చేస్తుంటే కొందరు రాజకీయ ప్రేరేపితులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. చెరువులు కాపాడు కోవాల్సిన బాధ్యత ఒక్క అధికార పార్టీది మాత్రమే కాదన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసం హైడ్రా ను అడ్డుకోవద్దని, హైడ్రా కూల్చివేతల కారణంగా నిజమైన పేదలు, బాధితులు ఉంటే వారికోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రంగయ్య హితవు పలికారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మాస్టర్ మైండ్స్ విద్యార్థి



**పెబ్బేరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలోని ఈనెల రెండవ తేదీన డా.బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి గోపి మీనాక్షి అండర్ 16 విభాగంలో 60 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైనటువంటి విద్యార్థిని మీనాక్షి,ని పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి అభినందించారు. ఎంపికైనటువంటి విద్యార్థిని ఈనెల 7,8వ తేదీలలో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పిఈటి దామోదర్ పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆది వారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ సత్య సాయి నృత్య అకాడమీ గురువులు చంద్రశేఖర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. గజవదన బేడువే, బ్రహ్మాంజలి, వరవీణా, శృంగార లహరి, కామాక్షి స్తుతి, సరస్వతి కీర్తన, అష్టలక్ష్మి, చంద్ర చూడ, దుర్గ స్తుతి మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

# వర్గీకరణపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి

- రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలి
- అనాధ హక్కుల సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య




**హైదరాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టమైన అదేశాలు ఉన్నపటికీని సీఎం పెండింగ్ లో పెట్టడం చాలా బాధాకరం అని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం సంస్థ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మసనం ఇచ్చిన తీర్పును అనుసరించి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొదట తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి, అవసరమనుకొంటే ఆర్డినెన్స్ తీసుకొచ్చి అమలు చేస్తామని అసెంబ్లీ నిండు సభలో హామీ ఇచ్చి తన దగ్గర ఉన్న విద్యా శాఖకు సంబంధించి డిఎస్సి ఫలితాలను సీఎం ఆగమేఘాల మీద ప్రకటించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 9న వారికీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తానని చెప్పి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై వారు ఈనెల 9న ఎమ్మార్పీఎస్ లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం బషీర్ బాగ్ డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నల్ల జెండాలతో నిర్వహించబోయే నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అనాధలు పూర్తి మద్దతుగా ఉంటామని ప్రకటించారు.

# రైతు భరోసా హామిని అమలు చేయాలి



**మైదుకూరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హత కలిగిన ప్రతి రైతుకు 20వేల రూపాయలు రైతు భరోసాను అందజేస్తానని హామీ ఇచ్చారని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. మైదుకూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వేదికగా రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ పట్టణ సమితి నాయకులు చౌక్కా సంజీవ రాయుడు, కానగూడురు రామ్మోహన్, ఆర్టిసి నాగరాజు, డోలు వెంకటేష్, గురుస్వామి తదితరులతో కలసి మీడియాతో రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ఇప్పటివరకు రైతుకు ఇచ్చిన హామీ మాట ఊసే లేదని గత ప్రభుత్వం తన ఐదు సంవత్సరాల సమయంలో కేంద్రం ఇచ్చే రైతు భరోసా డబ్బులతో కలిసి రాష్ట్ర వాటాను ఈ సమయానికి రైతులకు పూర్తిగా ఇచ్చిందని అయితే ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం రెండు విడతలుగా ఇప్పటికే నిన్నటికి తన నాలుగు వేల రూపాయలు రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతుభరోసాను ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ చేయకపోగా ఏ సమయంలో జమ చేస్తామని కూడా చెప్పక పోవడం గమనార్హం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా హామీని అమలు చేయాలని రైతు సేవా సమితి నాయకులు డిమాండ్ చేశారు.

# నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం

### సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**అనంతగిరి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** పేదోడి గొంతుక ఎర్రజెండా అని, ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ తరఫున నిరంతరం పోరాటాలను కొనసాగిస్తామని, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతగిరి మండలంలోని శాంతినగర్ లో నిర్మాణ, ప్రజా సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రసంగించారు. నిరంతరం ఉద్యమిస్తూ వారి పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు అన్నారు. ప్రతి మనిషికి పుట్టుక చావు అనేది సహజం కానీ కమ్యూనిస్టులు మాత్రం మరణించినా ప్రజల హృదయాల్లో బతికే ఉంటారని వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికుల నెత్తిన మోయరాన్ని భారాన్ని మోపి అన్యాయానికి గురిచేస్తుందని వారు అన్నారు. కార్మిక హక్కుల కోసం పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వారు అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి కామ్రేడ్ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విదానాలను అవలంబిస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రకటించిన 12 వేల భృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ ను ఆవిష్కరించిన పుల్లెల

### దేశపు మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్ సెంటర్




**హైదరాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** భారత దేశపు మొట్ట మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అయిన ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ ను నగరంలో ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఛాంపియన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రారంభించినట్లు ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ చైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ వెన్నెముక ఆరోగ్య సంరక్షణలో ఒక మైలురాయిని సూచిస్తుందని, దేశంలో వెన్నెముక సంరక్షణను మార్చే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేసిందన్నారు. ఈ సందర్భంగా నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ అనేది కేవలం క్లినిక్ మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిచే ఉద్యమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వి.చాముండేశ్వరనాథ్, హైసా జనరల్ సెక్రటరీ రామకృష్ణ లింగిరెడ్డి, ఫిన్లాండ్లోని నార్డిక్ హెల్త్లో శిక్షణ, విద్యా విభాగాధిపతి జోహన్నా పెంటి, ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ సహ వ్యవస్థాపకులు డా.సుకుమార్ సురా, సహ వ్యవస్థాపకుడు, సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రి పాల్గొన్నారు.

# విద్య వైద్యాన్ని ఉచితంగా ఇవ్వాలి

### బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### కర్నాటి రామ్మోహన్ రావు




**బోనకల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ప్రభుత్వాలు ఉచితాలు ఆకర్షణ పథకాలకు ప్రాధాన్యం తగ్గించి నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ప్రముఖ విద్యావేత్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీయట్ బోర్డు మాజీ జాయింట్ సెక్రటరీ కర్నాటి రామోహ్మన్ రావు అన్నారు.అదివారం మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థంగా 49వ ఉచిత వైద్య క్యాంపుని ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా హాజరైన కర్నాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ మానవాళికి, సూక్ష్మ క్రిముల మధ్య పోరాటం అనాదిగా జరుతుందని ఒకప్పుడు వ్యాధులు వస్తే ముత్యాలమ్మ,పోలేరమ్మకు మొక్కులు చెల్లించుకునే వారన్నారు.ఒక దేశంలో ఒక ప్రమాదం జరిగితే అది కేవలం ఆ దేశానికి పరిమితకాదని, ఇతర దేశాల మీద కూడా ఆ ప్రభావం పడుతుందన్నారు.కొద్ది గంటల్లోనే దేశాల నుండి దేశాలకు ప్రయాణం చేస్తున్నామని,ఆ ప్రయాణంతో పాటు అంటువ్యాధులు కూడా దేశాల నుండి దేశాలకు వ్యాపిస్తున్నాయి అన్నారు.అమెరికాలో ట్రిబుల్ వైరస్,కేరళలో మంకీ పాక్స్ లు వచ్చాయని, ప్రపంచంలో ఏ వైరస్లు వచ్చినా మన భారత్ కు చేరడానికి ఎంతో సమయంలో పట్టటం లేదని, దీనిని మానవాళికి సూక్ష్మ క్రిముల మధ్య జరుగుతున్న పోరాటంగా అభివర్ణించారు.ప్రపంచంలో చాలా వ్యాధులను మనం నియంత్రించగలిగామని, ఎటువంటి విపత్తులు వచ్చిన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే బాధ్యత ప్రజలపై ఉందన్నారు.భవిష్యత్ తరాలు ఎదగాలంటే విద్య కావాలి,ప్రస్తుత తరం నడవాలంటే వైద్యం కావాలని అటు వైపుగా ప్రభుత్వాలు ఉచితాలు ఇచ్చేలా రాజకీయ పార్టీలు పోరాడాలన్నారు.చైతన్య, నారాయణ వంటి కార్పోరేట్ కళాశాలలో ఉచితంగా పేదలకు విద్యను బోధించేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు.ఆరోగ్య శ్రీలో 1500 జబ్బులకు వైద్య సేవలందిస్తున్నామని చెప్పే ప్రభుత్వాలు,మోకాళ్ల చిప్పల మార్పిడి,క్యాన్సర్ వంటి జబ్బులను ఆరోగ్యశ్రీ చేర్చాలని కోరారు.ఇవి రాజకీయాలు కావు అని మన శ్రేయస్సు కోసం,మన భవిష్యత్ కోసం ప్రభుత్వాలపై,రాజకీయ పార్టీలపై ప్రజలు ఒత్తిళ్లు తీసుకురావాలని కోరారు.మనం ఏ రాజకీయ పార్టీలో పనిచేసిన ప్రభుత్వాలు ప్రజలకు కల్పించాల్సిన మౌళిక విషయాలు ఏమై ఉన్నాయో అవి సాధించుకునేందుకు పోరాటాలు చేయాలని కోరారు.బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బిపి, షుగర్,కంటి నిర్వహణ కమిటి సామాజిక స్పృహతో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న వైద్యులను, క్యాంపు నిర్వాహకులను అభినందించారు.ఈ క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్యనిపుణులు టి.పవన్ కుమార్,డి.సాయికుమార్ లు వైద్య సేవలందించగా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఆర్ఎంపిడబ్ల్యూ ఏటిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్,సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,సహాయ కార్యదర్శి ఆకెన పవన్ లు చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, మాజీ కో అప్షన్ సభ్యులు షేక్ హుసేన్, సిపిఎం నాయకులు దారగాని కృష్ణమూర్తి, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు,కొంగర కృష్ణయ్య, క్యాంపు సహాయకులు యంగల గిరి, వి సాగర్, విజయ తదితరులు పాల్గొన్నారు.



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కార్పొరేటర్ సునీత యాదవ్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధి యాదవ్ నగర్ సిద్ధి వినాయక దేవాలయంలో శ్రీ మహా లక్ష్మీ దేవి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

*–మల్కాజిగిరి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

## సాయి నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**మేడిపల్లి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణ చేశారు. అమ్మవారి పూజలో అనురాధ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ ఉత్సవ కమిటీ సభ్యులకు 40 కుర్చీలు, రెండు టెబుల్స్ అందించారు. పూజ తదనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీల అధ్యక్షకార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కుత్బుల్లాపూర్ లో ఘనంగా దసరా ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్ బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతషలతో ఉండాలని అమ్మవారిని కోరిన కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్.ఎమ్.సి.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి.అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేలపై పోలీసుల మెరుపు దాడి



**పామర్రు, సెప్టెంబర్ 6 (నిఘా న్యూస్):** కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. సుభాకర్ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్సై సుబ్రహ్మణ్యంకు రాబడిన రహస్య సమాచారంతో వారి సిబ్బందిని వెంటబెట్టుకొని కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేముల మడ గ్రామ శివారు డొంకలో బహిరంగ ప్రదేశంలో కొంత మంది వ్యక్తులు కోడి పందెం వేయు చుండగా, పోలీస్ వారి రాకను చూసి పారిపోతుండగా, వారిలోని కొంతమందిని పట్టుకోని వారి వద్ద నుండి 6730 నగదు, ఒక కోడి స్వాధీనం చేసుకొని, వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. మండలంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** అక్టోబర్ 7వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## హెచ్ బీ కాలనీలో ఎమ్మెల్యే పూజలు



**మౌలాలి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి ఉల్లెం బాలరాజు, చారి, బాలయ్య గౌడ్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శ్రేయా రెడ్డి వివాహ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావుకు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి అందించారు.

*మల్కాజిగిరి అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

## దుర్గామాత ఆలయంలో అన్నదానం



**కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 6 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలోని దుర్గామాత అమ్మవారి ఆలయ కమిటీ సమక్షంలో ఆదివారం దాది సుధాకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నా వంతు సహాయ సహకారాలు అందించానని అమ్మవారి దయతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇంకా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు అమ్మవారి దయతో చేస్తానని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, బొమ్మకల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాచర్ల సత్యనారాయణ, వార్డ్ మెంబర్ సాయవేణి సుజాత రవీందర్, ఏరువా జోజిరెడ్డి, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకుంటున్న కేదార్నాథ్ మండపం



**వేములవాడ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు వేములవాడ పట్టణం లోని పలు వాడల్లో అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. ఆధునిక పోకడలకు భిన్నంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పట్టణంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహం పలువురిని ఆకట్టుకుంటుంది. వేములవాడ పట్టణంలోని గాంధి నగర్ లో పంచముఖ హనుమాన్ ఆలయం వద్ద అంజనీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవి అమ్మవారి విగ్రహ వేదిక కేదార్నాథ్ ఆలయ మండపం నమూనా అందర్నీ ఆకట్టుకుంటుంది యూత్ సభ్యులు అమ్మవారిని ప్రతిష్ఠించారు. అర్చకులు శివ శంకరాచారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి పది రోజులపాటు రోజుకో అలంకారంలో పూజ నిర్వహిస్తున్నారు. మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమాలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా యూత్ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో అమ్మవారి విగ్రహాలను తీసుకువచ్చి పూజలు నిర్వహిస్తారు. కేదార్నాథ్ ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వచ్చి దర్శించుకొని, నిర్వాహకులను పలువురు అభినందించారు.

## కుట్టు మిషన్లు అందజేసిన లయన్ సభ్యులు



**చంద్రగిరి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువులో లయన్స్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ దామల చెరువు మ్యాంగో వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ కు ఐదు కుట్టుమిషన్లు ఆదివారం వితరణ చేశారు. ఈ వితరణ చంద్రారెడ్డి హెచ్ మేడం డిస్టిక్ గవర్నర్ ప్రారంభించారు. దామలచెరువు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి.నాగూర్, సెక్రటరీ ఆర్పీ నాగూరు, లయన్స్ క్లబ్ దామల చెరువు మ్యాంగో సభ్యులు, శిక్షణకు విచ్చేసిన మహిళలు విచ్చేశారు. ఈ కుట్టు మిషన్ల వితరణ కార్యక్రమంలో పి. ఆనందయ్య, డిస్ట్రిక్ట్ గవర్నర్-2 ప్రతాప్ యాదవ్, గౌతమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు.. కోట రోడ్లపై కనికరం చూపండి

### డ్రైనేజీ కాలువలు ఆక్రమణలతో ప్రయాణికులకు ఇబ్బందులు



**గూడూరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఫోటోలో అచ్చం చెరువులా కనిపిస్తున్నది కోట ఆర్టీసీ కూడలి వద్ద గల కోట -గూడూరు ప్రధాన రహదారి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే రోడ్డు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారుతుంది. మోస్తారుగా వర్షం పడితే చాలు రోడ్డుపై నీటితో పాటు పక్కనే డ్రైనేజీ ఉప్పొంగి ఆ నీరంతా వచ్చి రోడ్డుపైకి చేరుతుంది. దీంతో రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు పడే పాట్లు అన్నీ ఇన్ని కావు. ఒక్కోసారి భారీగా నీరు రావడంతో బైక్ లు, కార్లు, ఆటోలు రోడ్డు పై ఉన్న గుంటల్లో పడి ప్రమాదలకు గురి అవుతున్నారు. వర్షపు నీరు మళ్లించేందుకు ప్రత్యాన్మాయంగా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి ఉన్న అవి ఆక్రమణలకు గురి కావడంతో చినుకు పడితే చాలు ఈ రోడ్డుపై వరద నీటితో నిండి పోవడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుచునే దాఖలాలు లేవు. ఇది సాగునీటి కాలువ కాదుంకోట రోడ్డే..! పై ఫొటోలో కనిపిస్తుంది సాగునీటి కాలువ అనుకుంటే తప్పులో అడుగు వేసినట్లే. పై ఫోటోలో కనిపిస్తుంది సాగునీటి కాలువ కాదు, కోట రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరదనీరు రోడ్డుపైకి రావడంతో సాగునీటి కాలువను తలపిస్తుంది. రోడ్డుపైకి వరదనీరు రావడంతో రాకపోకలకు విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై వరదనీరు ఉన్నట్లు తెలియని ద్విచక్ర వాహనదారులు నీటిలో ప్రయాణం చేయడంతో వాహనాల సైలెన్సర్ లోపలకు నీరు వెళ్లి వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. డ్రైనేజీ కాలువలు ఆక్రమణకు గురికావడం వలనే రోడ్డుపైకి వరదనీరు వస్తుందని ప్రజలు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపైకి వరదనీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు కోరుతున్నారు.

# వీరశైవ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**తాండూరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ అధ్యక్ష కమిటీ అధ్యక్షతన నూతనంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కమిటీ, తాండూరు పట్టణ, తాండూరు మండల, బషీరాబాద్ మండలం, యాలాల్ మండలం పెద్దేముల్, మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వీరశైవ రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలుగా ఉన్న వీరశైవ లింగాయత్ లింగాయత్ బలిజ కుటుంబాలకు తోడ్పాటు అందించాలని వెల్లడించారు. ఐక్యతతో ఉండి ప్రభుత్వం ద్వారా మన హక్కులను పొందాలన్నారు. కుల సంఘాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం వివరించారు. ఐక్యమత్యంతో ఉండడంతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో జిల్లా కమిటీ అధ్యక్షులు ఉదయ శంకర్, గౌరవ అధ్యక్షులు మొగిళి వీరేశం, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి శివకుమార్, తాండూరు పట్టణం, తాండూరు మండలం, యాలాల మండలం, బషీరాబాద్ మండలం, పెద్దేముల్ మండలం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కమిటీ సభ్యులు ఉన్నారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

# రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ కలుసుకున్న మిత్రులు



**పెబ్బేరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** పదిహేడేళ్ళ వయసులో విడిపోయి రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ కలుసుకున్న మిత్రులు, ఉపాధ్యాయులు పరస్పరం పలకరింపులతో అనందోత్సాహాలలో మునిగి పోయారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సంబరపడ్డారు. తమ తోటి మిత్రుల ఉన్నతికి పులకించిపోయారు. 2001-2002 కి చెందిన పెబ్బేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం పెబ్బేరు పట్టణంలోని వల్లపు రెడ్డి పంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగింది. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులంతా ఉత్సాహంగా పండుగ చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలు తెలుసుకున్నారు. వివిధ వృత్తులు,వ్యాపారాలు,ఉద్యోగాల్లో స్థిరపడి జీవితం సాగిస్తున్న వారంతా చిన్న నాటి ముచ్చట్లను నెమరు వేసుకొన్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఒకరికొకరు పరిచయాలు చేసుకోవడం, తాము ప్రస్తుతం ఏ రంగంలో స్థిరపడ్డామో వంటి వివరాలను,కుటుంబ వివరాలను తమ ఆప్తుల దగ్గర పంచుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలను, విద్యను బోధించిన గురువలను చూసి ఎంతో ఉద్వేగానికి లోనయ్యారు. తాము పాఠశాలలో చదివే రోజులలో చేసే చిలిపి పనులు, ఆడుకున్న ఆటలను గుర్తు చేసుకున్నారు. తమ విద్యను బోధించిన ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులందరూ గ్రూప్ ఫోటో దిగారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాథ్, సత్యం, సింగన్న, ధర్మారెడ్డి లను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు పూజారి గోపి, బలపాల చంద్రశేఖర్, ఉమాశంకర్, మణికంఠ మొబైల్ శివ, శ్రీనివాసులు, రమేష్,కొప్పుల దిలీప్, రాఘవేంద్ర పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్ అధ్యక్షుడిగా వెంకటేష్



**మేడిపల్లి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** బాపూజీ నగర నూతన అధ్యక్షుడిగా బాల్ద వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండవ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు బాల్ద వెంకటేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి బిక్నుడు రాజయ్య, కోశాధికారి కన్న ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బండారు కిష్టయ్య, సంయుక్త కార్యదర్శులు బండారు యాదమ్మ, శ్యామల రఘు, ముఖ్య సలహాదారులు శ్యామల సాయిలు,బాసవేసి వెంకటయ్య,కడెం యాదగిరి, జూపల్లి యాదగిరి, బండారు యాదగిరి,కార్యవర్గ సభ్యులు నిమ్మల మల్లేష్,ఎం శ్రీనివాస్, మాలే విష్ణుమూర్తి, నరేంద్ర వర్మ,మేకల అనిత,బిబ్బల రామచందర్, గునుపూరి రమేష్, మంగలపల్లి క్రిష్ణ, బండారు సుమిత,శ్యామల సోమమ్మ, బండారు యాదమ్మ, శ్యామల లలిత ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాల్ద వెంకటేష్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపూజీ నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాలనీ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,ప్రధానంగా రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి వసతులు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధవహిస్తాననితెలిపారు. కాలనీసమస్యలు ఎప్పటికప్పుడు కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన సీజనల్ జ్వరాలు

### డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్



**వికారాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** జ్వర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు. డాక్టర్లు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, ప్రాథమిక దశలోనే, ప్రాథమిక వైద్యం అందించడంతో ప్రజలు ఆరోగ్యవంతులు అవుతున్నారని డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటూ వ్యాధులు, విష జ్వరాలు సంక్రమించడం సర్వసాధారణమని తెలిపారు. అయితే జ్వర లక్షణాలతో గత మూడు నెలల నుండి ఆసుపత్రులకు ప్రజల తాకిడి అధికంగా ఉండేదని పేర్కొన్నారు. అయితే జ్వర లక్షణాలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ల ఆధ్వర్యంలో, డాక్టర్లు, వైద్య సిబ్బంది నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో జ్వర తీవ్రత తగ్గిందని వివరించారు. తద్వారా జ్వరాలు వ్యాప్తి సంఖ్య తగ్గిందని వెల్లడించారు. అదేవిధంగా వర్షాలు తగ్గుముఖం పట్టడం ప్రధాన కారణమని తెలిపారు. అయినా కానీ ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని సూచించారు. జిల్లా పరిధిలోని వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవల గురించి వివరించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో, కొడంగల్ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రప్రియ ఆధ్వర్యంలో, పరిగి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మర్పల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది జ్వర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ప్రాథమిక దశలోనే ప్రాథమిక వైద్యం అందించడంతో జ్వర వ్యాప్తిని అరికట్టడంలో సఫలీకృతం అయ్యారని వివరించారు. దీంతో డాక్టర్ల వైద్య సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తన్వి బేబీ కిడ్స్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ బొడ్రాయి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తన్వి బేబీ కిడ్స్ స్టూడియోను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంతగా వ్యాపార రంగంలో అడుగుపెడుతున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. సరసమైన ధరలకు ప్రజలకు స్టూడియో ని అందుబాటులో ఉంచాలని వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్న బాలకృష్ణ, పిల్లి నాగరాజు ,జెట్ట కిషోర్, నర్సింహ రెడ్డి సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ లో దుర్గామాత అమ్మవారిని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ ను సన్మానించారు.

*-గోల్నాక, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

## వైసీపీని బలోపేతం చేయాలి: కాకాని



**నెల్లూరు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి డా.కాకాణి గోవర్ధన్ రెడ్డికి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి విచ్చేసి, అభినందనలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. కాకాణి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు, కందుకూరు నియోజకవర్గాన్ని కలుపుకొని 11 నియోజకవర్గాలలో అందరం కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దాలన్నారు. గత మూడు వారాలుగా, జిల్లా వ్యాప్తిగా అనేక మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి అభినందనలు తెలియజేసిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. -

## కాలువల్లో నిలిచిపోయిన మురికి నీరు

### దుర్గంధంతో దోమలు రోగాల వ్యాప్తి



**రాయచోటి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** లక్కిరెడ్డిపల్లిలో ప్రతి డ్రైనేజీ కారాలు కంపు కొడుతున్న పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లిలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా లక్కిరెడ్డిపల్లి డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని పంచాయతీగా ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు ఆర్టీసీ బస్టాండ్ పాత మసీదు బజార్లలో పూర్తిస్థాయిలో డ్రైనేజీలోని మురికి నీరు నిలబడిపోయి కంపు కొడుతున్నాయని ఆయన అన్నారు. పంచాయతీ అధికారి ఇప్పటికైనా డ్రైనేజ్ కాలువలు చేయించి మురికి నీరు తొలగించాలని ఆయన కోరారు. మురికి నీరు ఇళ్ల మధ్యలో రోడ్లమీద రావడంతో చుట్టుపక్కల ప్రజలకు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు మురికిని తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎన్.రమేష్ కె.ఓబులేసు ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా అంజయ్య



**వలిగొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోల్నేపల్లి గ్రామానికి చెందిన జోగు అంజయ్య ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞత తెలిపారు.



ఉప్పల్ బాగాయత్ లో ఏర్పాటు చేసిన అపెక్స్ అబ్రాడ్ స్టడీస్ కన్సల్టెన్సీ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు.
-ఉప్పల్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):

## నేడు మీకోసం ప్రజా ఫిర్యాదుల వేదిక

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ అక్టోబర్ 7 వ తేదీన యధావిధిగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. అక్టోబర్ 7 సోమవారం "పి జి ఆర్ ఎస్-మీ కోసం" ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్, మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో స్థానికంగా అందుబాటులో ఉండే డివిజనల్, మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని ఆ ప్రకటనలో తెలియ చేశారు. సోమవారం కార్యాలయాల్లో ఒకే చోట అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరించాలన్నారు.

## వలిగొండలో దుర్గామాత పూజలు



**వలిగొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా దుర్గాదేవి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్త భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలే చంద్రశేఖర్ దుర్గాదేవిని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమం వేద బ్రాహ్మణులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నరాత్సవాలలో పూజా కార్యక్రమంలో పాల్గొనిన భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ కు శివాజీ యువజన సంఘం సభ్యులు, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు శిష్టి సతీష్, కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బచ్చు శ్రీనివాస్ గుప్తా మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, మాటూరి శివ, ఆమనగంటి శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు




**విశాఖపట్నం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు చేయలేదని కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింత మోహన్ ప్రశ్నించారు. విశాఖ ప్రెస్ క్లబ్ లో శు క్రవారం మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తామని ప్రకటన గుర్తు చేశారు. కానీ మూడు నెలలు కావస్తున్నా ఉచిత బస్ రాలేదని మండిపడ్డారు.సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదన్నారు.

## విశాఖలో 86 లక్షల చోరీ సొత్తు స్వాధీనం



**విశాఖపట్నం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** విశాఖ నగరంలో గత నెలలో 105 దొంగతనాలు జరుగుగా 77 కేసులు చేదించినట్లు విశాఖపట్నం పోలీస్ కమీ షనర్ సంకబ్రత తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 86 లక్షల చోరీ సొత్తు ని స్వాధీనం చేసుకున్నామన్నారు. బాధితులకు వారి వస్తువులను అందించినట్లు తెలిపారు. చోరీ అయిన వస్తువుల్లో బంగారం, వెండి, నగదు వివిధ వాహనాలు ఉన్నాయని అన్నారు.

# దుర్గమ్మ వారి బంగారు చీరకు 50 లక్షల విరాళం

### రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు

**గోకవరం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ అలయం వద్ద శనివారం రాత్రి గ్రామస్తులు ఆచంటరాజు దంపతుల ఆధ్వర్యంలో భవానీల పడిపూజ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భవానీలు పడిపూజ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ పడిపూజ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఏడాది కనకదుర్గమ్మ వారికి బంగారు స్వర్ణ కిరీటం చేయించాలని సంకల్పించామని, తాను రూ.14 లక్షలు విరాళం ఇవ్వగా, భక్తులు ఏడు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారని, మొత్తం రూ.21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం, చేయించడం జరిగిందని తెలిపారు. ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథరావు శర్మ అమ్మవారికి బంగారు చీర చేయించాలని కోరాగా వచ్చే ఏడాదికి అమ్మవారికి బంగారు చీర తయారు చేయించాలని సంకల్పించామన్నారు అమ్మవారి బంగారు చీరకు రూ. 70 నుంచి, 75 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇందులో అధిక భాగం రూ. 50 లక్షలు వరకు తాను విరాళంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని



ప్రకటించారు. అమ్మవారి బంగారు చీరకు 70, నుంచి 75 లక్షల రూపాయలలో భక్తులు ఎంత ఇస్తే అంత మిగిలింది 50 లేదా 60 లక్షల అయినా, తాను విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గోకవరం దేవి చౌక్ కనక దుర్గమ్మ వారి మహిమలు చాలా గొప్పవని, అమ్మవారి వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకువెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మన ప్రాంతంలో చదువుకుటున్న విద్యార్థులు సంగీత, సాంస్కృతిక, నృత్యాలు అన్ని రంగాలలో శాస్త్రీయ విజ్ఞానం సంపాదించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో రూ. 12 కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక తంటికొండ వెళ్లే రహదారిలో నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నానని, ఈ కళ్యాణ మండపంలో అనుభవజ్ఞులచే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అలాగే దేవి చౌక్ కనక దుర్గమ్మ ఆలయం వద్ద శాశ్వత షెడ్డును కూడా తాను నిర్మిస్తానని, నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ప్రకటించారు. ఈ షెడ్ నిర్మాణంలో దేవి చౌక్ అమ్మవారి ఆలయ నిర్మాణ దాతలు పేర్లను ప్రతిబింబించేలా నిర్మిస్తామని తెలిపారు. ఇతర మతస్తులను గౌరవిస్తూ, మన హిందూ మతాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు శక్తివంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా హిందూమతం కోసం వ్యతిరేకంగా మాట్లాడితే ఏటువంటి హింసకు తావు లేకుండా వారిని చట్టబద్ధంగా ఎదుర్కొందామని కోరారు. రాబోయే కాలంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంత దూరమైన వెళ్లి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, దేవి చౌక్ సేవకులు, భవాని భక్తులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# మార్గదర్శకంగా నిలిచిన సావిత్రి సేవలు

### సావిత్రి సంతాప సభలో కాంగ్రెస్ నాయకులు

**మధిర, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** మధిర రామాలయం మాజీ చైర్మన్ సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు తల్లి సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మధిర పట్టణంలో అభిరామ్ టవర్స్ వద్ద పల్లపోతు సావిత్రి సంతాప సభ జరిగింది.ఈ సంతాప సభకి వివిధ పార్టీ నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు హాజరై సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాట్లాడుతూ, సావిత్రమ్మ అందరితో కలిమిడిగా ఉండేవారని సావిత్రమ్మ మొదటి నుండి సాటివారికి సహాయం చేయాలనే ఆలోచన కలిగిన గృహిణి అని,తను బయటికి రాలేక పోయినా తన కుమారుడు ప్రసాదరావుతో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఈ ప్రాంత ప్రజలకి సేవలందించారని కొనియాడారు. సావిత్రమ్మ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ



సంతాప సభకి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్,బిఆర్ఎస్ రావూరి శ్రీనివాసరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, కరివేద సుధాకర్, మొండితోక సుధాకర్, పల్లపోతు కుటుంబ సభ్యులు వివిధ పార్టీలకు చెందిన తదితర నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**షాద్ నగర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం.ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో రాయల్ గార్డెన్స్ కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2010-13 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రాయల్ గార్డెన్ లో పండుగల మారింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు



అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై.. ఐక్య పోరాటాలు నిర్వహించాలి: ఏఐఎస్ఎఫ్

**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** విద్యారంగ సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్వహించి విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం ఉద్యమించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి అన్నారు. ఆదివారం అఖిల భారత విద్యార్థి సమైక్య అబ్దుల్లాపూర్ మెట్ మండలం నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చింత వెంకటేష్ అధ్యక్షతన ఆర్ ఎన్ ఆర్ కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశివర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతో పాటు విద్యారంగ సమస్యల పైన ఐక్య పోరాటాలు నిర్వహించాలని భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా పోరాటాలు నిర్వహించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా విధానానికి వ్యతిరేకించి నాణ్యమైన విద్య కోసం ఉద్యమించాలని




పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శిగా చింత వెంకటేష్, అధ్యక్షులుగా భూక్యా వినోద్, ఉపాధ్యక్షులు వట్టి కార్తీక్ రెడ్డి, గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి, కో-కన్వీనర్ చెంచేటి జ్యోష్ణ, సహాయ కార్యదర్శి వి.సత్యం, కోశాధికారి అల్లెంకి అఖిల, కార్యవర్గ సభ్యులుగా ఎన్.భాను ప్రకాష్, ఐ.భాను ప్రకాష్, చందు, అరవింద్, నరేష్, నవీన్, రాఘవ తో పాటు 10 మంది కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# షాప్ చైర్మన్ రవి నాయుడుకు ఘన సన్మానం

- తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డా.ప్రవీణ్
- 68వ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు ప్రారంభం

తిరుపతి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్): రాష్ట్ర సాప్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి తిరుపతి విచ్చేసిన ఏ రవి నాయుడును తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు మొట్ట మొదటసారిగా విచ్చేసి ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ రాష్ట్రస్థాయి టైక్వాండో రాష్ట్ర పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కార్యదర్శి ఆర్ శ్రీధర్ లు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్




ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ వారికి అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల స్పోర్ట్స్ అథారిటీ లను సందర్శించి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలు క్రీడాకారులకి కావలసిన క్రీడా పరికరాలను పర్యవేక్షించి క్రొత్త అకాడమీలు ఏర్పాటు చేయడానికి కావలసిన నిధులను, ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలకు కావలసిన నిధులను సమకూర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వీటన్నిటినీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అదేవిధంగా తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థని ఒక మోడల్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. అలాగే తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ జిల్లాలని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డి ఎస్ డి వో సయ్యద్ సాహెబ్ స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, డీఈవో వి శేఖర్, డిప్యూటీ డిఇఓ బాలాజీ, అవినాష్ వివిధ జిల్లాల కోచ్ లు, పీఈటీ, రెఫరీలు తదితరులు పాల్గొన్నారు.



బాలాపూర్ విశ్వహిందూ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాతను బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
-బాలాపూర్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):

## అన్నపూర్ణా దేవి అలంకారంలో చాముండేశ్వరి దేవి




**తిరుపతి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట క్రాస్ రోడ్డు ఎల్,ఎస్ నగర్ కాలనీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన గల శ్రీ శక్తి చాముండేశ్వరీ దేవి దేవాలయము నందు శర్న్నవరాత్రులలో 4వ రోజు ఆదివారం చాముండేశ్వరి దేవి అన్నపూర్ణా దేవి అలంకరణములో భక్తులకు దర్శన భాగ్యం కల్పించింది. ఉదయం అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకము, అలంకారము, హెూమము, చేసి భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి దివాకర్ రెడ్డి దంపతులు,తుడా మాజీ చైర్మన్ జి.నరసింహ యాదవ్ విచ్చేసి అమ్మ వారిని దర్శించుకొని, అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా గజేంద్రబాబు, సుధాకర్, నరేష్ బాబుల కుటుంబ సభ్యులు వ్యవహరించారు.భక్తులు పెద్ద సంఖ్య లో విచ్చేసి అమ్మ వారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమములు ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఆర్ పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై.. గందరగోళంలో కాంగ్రెస్ ప్రభుత్వం

### బీజేపీ నాయకురాలు రాజేశ్వరి



**హైదరాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** రుణమాఫీ లెక్కలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన బిజెపి నేతలకు అర్థం కావడం లేదని దీక్షల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నారని మంత్రులు తుమ్మల, కొండా సురేఖ వ్యాఖ్యలను బీజేపీ రజక సెల్ కన్వీనర్ రాజేశ్వరి. ప్రభుత్వంలోని మంత్రుల మధ్య సమన్వయం లేక ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతూ రుణమాఫీ పై రైతులను గందరగోళపరుస్తున్నారని అన్నారు. ఒక మంత్రి మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేశామంటే మరో మంత్రి సగం సగం మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని మిగతా వారికి కూడా త్వరలోనే చేస్తామని ప్రకటన చేయడం మంత్రుల స్థాయి దిగజార్చుకోవడ మేనని అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయమని ప్రజల పక్షాన నిలదీస్తే బిజెపి నేతలపై విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.



విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో పాల్గొనేందుకు విశాఖ వచ్చినవారు కూర్మన్నపాలెం వద్ద మాట్లాడుతూ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలన్నారు. ఆదివారం దిక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉక్కు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు
-విశాఖపట్నం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):



వలిగొండ మండలం మొగిలిపాక గ్రామం శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొగిలి పాక గ్రామం స్నేహ యూత్ కు సౌండ్ బాక్స్ లకు యాభై వేల రూపాయలు మరియు డైమండ్ యూత్ కు 50 వేల రూపాయలు గోపురం వేయడానికి స్థానిక మాజీ ఎంపీటీసీ మొలిపాక శ్రీలత రమేష్ సహాయము చేశారు. వారి కుటుంబం ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు.

*-వలిగొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

# వాలంటీర్ల కు ఇచ్చిన హామీల అమలుకు కసరత్తు

## మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం

విజయవాడ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. తాజాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా కూటమి సర్కార్ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్లకు కీలక హామీ ఇచ్చింది. వారికి గౌరవ వేతనం పెంచడమే కాకుండా వారిని విధుల్లో కొనసాగిస్తామని, ఎవ్వరూ రాజీనామా చేయవద్దని హామీ ఇచ్చింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా సరే వారికి జీతాలు పెరగలేదు. వారికి అందిచాల్సిన వేతనాలు కూడా అందలేదు. సీఎం చంద్రబాబు ముందు ఎన్నిసార్లు వాలంటీర్ల ప్రస్తావన వచ్చినప్పటికీ వారికి త్వరలోనే మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్తూ వస్తున్నారు. గత వైసీపీ సర్కార్ వాలంటీర్ల సాయంతోనే అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారు అయిపోయింది. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వాలంటీర్లు కీలకంగా వ్యవహరించిన పెన్షన్ల పంపిణీలో కూడా వారికి పాత్ర శూన్యంగా మారింది. ఈ కేబినేట్ భేటీలోనే..! ఇటీవలే నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు త్వరలోనే వాలంటీర్లకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్తామని అన్నారు. దీంతో ఈ వారంలో నిర్వహించే కేబినేట్ సమావేశంలో వాలంటీర్లకు సంబంధించి ప్రస్తావన వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వారికి సంబంధించి మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో వాలంటీర్లకు ఏ విభాగంలో విధులకు కేటాయించాలనే దానిపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవం వేతనం రూ.10వేలపైన కూడా సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. వారికి దీంతో పాటుగా టెక్నికల్ స్కిల్స్ కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం ఏపీలో వాలంటీర్ల కొనసాగింపుపై సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ కొనుగోలు కోసం వాలంటీర్లకు ప్రతి నెలా ఇచ్చే రూ.200ల భత్యం నిలిపివేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు, ప్రజలకు వివరించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లకు పేపర్ భత్యం అందించేవారు. సర్క్యులేషన్ ఎక్కువగా ఉన్న పేపర్ కొనుగోలు చేసేందుకు గానూ ప్రతి నెలా రూ.200 భత్యాన్ని 2.60 లక్షల మంది వాలంటీర్లకు చెల్లిస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రూ.200 భత్యాన్ని నిలిపివేయనున్నట్లు సమాచారం.

# కాకాణి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టిన సోమిరెడ్డి




**తిరుపతి, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తోడేరు రెడ్డి పాలన ఎలా సాగిందో చూడటానికి వచ్చాం. మా హయాంలో మంజూరై నిర్మాణం పూర్తయిన చేపల మార్కెట్ ప్రారంభానికి నోచుకోలేదు. జెడ్పీ హైస్కూలు ప్రహరీ పడిపోయి భద్రత లేకుండా పోయింది. వాచ్ మన్ లేక రక్షణ కరువైంది. భవన నిర్మాణాలన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. ఐదేళ్లలో దారుణంగా తయారైన శ్మశానానికి మట్టి తోలి బాగు చేస్తుంటే అమ్ముకుంటున్నామని కాకాణి కూస్తాడు. నిన్నటి వరకు వర్షం కురిస్తే శ్మశానంలో అడుగుపెట్టే పరిస్థితి లేదు. ఇప్పుడు ఒక్కసారి వచ్చి చూడమనండి. శ్మశానం ఎలా బాగుపడిందో కనిపిస్తుంది. పేదలు తమ ఇళ్ల బేస్మెంట్లలోకి మట్టి తోలుకుంటామంటే ఏడుస్తాడు. రైతులు తమ పొలాలను చదును చేసుకుంటామంటే కడుపు మంటతో అల్లాడుతున్నాడు. ప్రజలు, రైతుల అవసరాల మేరకు అధికారుల పర్యవేక్షణలో మట్టి తోలుకునే అవకాశం కల్పిస్తున్నాం. అక్రమంగా ఒక్క ట్రక్కు మట్టి కూడా ఊరు దాటేందుకు లేదని పోలీస్, రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి దోచుకోవడం, దాచుకోవడం తప్ప సర్వేపల్లి నియోజవర్గానికి చేసింది శూన్యం ముత్తుకూరు హైస్కూలును అభివృద్ధి చేయడంతో పాటు వాచ్ మన్ నియామకానికి చర్యలు తీసుకుంటాను జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాను. పేదల ఆకలి తీర్చేందుకు ముత్తుకూరులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు.


# వాలంటీర్ల కు ఇచ్చిన హామీల అమలుకు కసరత్తు

## ● మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం

**విజయవాడ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. తాజాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా కూటమి సర్కార్ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్లకు కీలక హామీ ఇచ్చింది. వారికి గౌరవ వేతనం పెంచడమే కాకుండా వారిని విధుల్లో కొనసాగిస్తామని, ఎవ్వరూ రాజీనామా చేయవద్దని హామీ ఇచ్చింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా సరే వారికి జీతాలు పెరగలేదు. వారికి అందిచాల్సిన వేతనాలు కూడా అందలేదు. సీఎం చంద్రబాబు ముందు ఎన్నిసార్లు వాలంటీర్ల ప్రస్తావన వచ్చినప్పటికీ వారికి త్వరలోనే మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్తూ వస్తున్నారు. గత వైసీపీ సర్కార్ వాలంటీర్ల సాయంతోనే అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారు అయిపోయింది. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వాలంటీర్లు కీలకంగా వ్యవహరించిన పెన్షన్ల పంపిణీలో కూడా వారికి పాత్ర శూన్యంగా మారింది. ఈ కేబినేట్ భేటీలోనే..! ఇటీవలే నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు త్వరలోనే వాలంటీర్లకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్తామని అన్నారు. దీంతో ఈ వారంలో నిర్వహించే కేబినేట్ సమావేశంలో వాలంటీర్లకు సంబంధించి ప్రస్తావన వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వారికి సంబంధించి మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో వాలంటీర్లకు ఏ విభాగంలో విధులకు కేటాయించాలనే దానిపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవం వేతనం రూ.10వేలపైన కూడా సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. వారికి దీంతో పాటుగా టెక్నికల్ స్కిల్స్ కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం ఏపీలో వాలంటీర్ల కొనసాగింపుపై సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ కొనుగోలు కోసం వాలంటీర్లకు ప్రతి నెలా ఇచ్చే రూ.200ల భత్యం నిలిపివేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు, ప్రజలకు వివరించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లకు పేపర్ భత్యం అందించేవారు. సర్క్యులేషన్ ఎక్కువగా ఉన్న పేపర్ కొనుగోలు చేసేందుకు గానూ ప్రతి నెలా రూ.200 భత్యాన్ని 2.60 లక్షల మంది వాలంటీర్లకు చెల్లిస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రూ.200 భత్యాన్ని నిలిపివేయనున్నట్లు సమాచారం.


# శ్రీశైలంలో కైలాస వాహనంపై దేవ దేవుడు




**శ్రీశైలం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** దేవీ శరన్నవరాత్రులు శ్రీశైల క్షేత్రంలో కనులపండుగగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో నాల్గో రోజైన ఆదివారం భ్రమరాంబ అమ్మవారు కుష్మాండ దుర్గగా భక్తులకు అభయమిచ్చారు. దేవీ అవతారాల్లో కుష్మాండ దుర్గ సాత్విక రూపంలో సింహవాహనాన్ని అధిష్టించి ఎనిమిదిచేతుల్లో కుడివైపు పద్మం, బాణం, ధనస్సు, కమండలం, ఎడమవైపు చక్రం, గద, జపమాల, అమృతకళశాన్ని దాల్చి భక్తులకు దర్శనమిచ్చినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు.

# ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్



**హైదరాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. రేపు ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యే అవకాశం ఉంది. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరద నష్టం వివరాలను షాకు అందించనున్నట్లు సమాచారం. అలాగే కేంద్ర ప్రభుత్వం నిర్వహించే హోంమంత్రుల సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పెద్దలతో సమావేశం అవుతారు. రాష్ట్రంలో క్యాబినెట్ విస్తరణ, తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది.



వలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫ్లవర్ డెకరేషన్ ప్రొప్రైటర్ ఖుర్షిద్ అమ్మవారి శోభాయాత్రలో శివాజీ యువజన సంఘం సభ్యులకు పదివేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. శివాజీ విధాన సంఘం కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

*-వలిగొండ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):*

# సంగారెడ్డిలో పోలీసుల బతుకమ్మ సంబరాలు

## జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్





**సంగారెడ్డి, సెప్టెంబర్ 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట మహిళలు అత్యంత ప్రాధాన్యత నుంచే పండుగ బతుకమ్మ పండుగ అని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ సూచించారు. ఆదివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు అత్య%శీ%త గౌరవంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలను ఘన%శీ%గా నిర్వహించుటకు అన్నిరకాల జరపాలని అన్నిరకాల చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లా పోలీసు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు.మన ఆచార సంప్రదాయాలకు అద్దంపట్టేల బతుకమ్మ పాటలు, కొలాటలతో ఆడపడుచులు ఆడి పాడిన బతుకమ్మ పాటలుఅందరినీ ఆకర్షించాయి. సద్దుల బతుకమ్మ వేడుకలో హాజరైన పోలీసు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కనకాపూర్ లో కొనసాగుతున్న దసరా ఉత్సవాలు





**లోకేశ్వరం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కనకాపూర్ గ్రామంలోని ఆలయంలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారు నాలుగవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిస్తుంది కొలిచిన వారికి కొంగుబంగారంగా అమ్మవారు మొక్కులు తీర్చుకునేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు వస్తున్నారు. భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు, అమ్మవారి ప్రత్యేకత ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గ దేవి అక్కడే ఉంది. అయితే తెలంగాణలో కనకాపూర్ గ్రామంలోనే ఉంది గ్రామస్తులు నియమనిష్టలతో ప్రతిరోజు మహిళలు మంగళ హారతులతో ప్రతి ఇంటి నుండి ఒక మంగళారతి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఒకప్పుడు కనకాపూర్ గ్రామానికి ఏమీ లేక విలవిల పోతున్న సమయంలో, బ్రహ్మేశ్వర శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీ కి కనకాపూర్ గ్రామస్తులు గోడు వెళ్ళబోసుకోగా స్వామివారు మీ ఊర్లో కనుక దుర్గాదేవి ఆలయం కట్టించండి మీకు కనక వర్షం కురుస్తుందని చెప్పగా గ్రామస్తులంతా ఏకమై ఆలయాన్ని నిర్మించారు, అప్పటినుండి పంటలు బాగా పండి గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉన్నారు, ప్రతి ఏటి అమ్మవారి పుట్టినరోజు నవరాత్రులు ఘనంగా జరుపుకుంటారు, ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నిజామాబాద్ జిల్లా మహారాష్ట్ర నుండి కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేస్తారు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చివరి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

# దుర్గామాతకు ధనసరి సూర్య పూజలు



**ఏటూరునాగారం, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో దుర్గా మాత మందిర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఆలయం నందు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి,మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అనంతరం సూర్య మాట్లాడుతూ లోకాలను కాపాడే తల్లి దుర్గా మాత ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,మడుగూరి ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఎండీ వలియాబీ సలీం,మండల ఉపాధ్యక్షులు ఈసం నర్సయ్య,యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్వ సాయి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, బండారి లక్కీ, ఎండీ పరుక్, ముస్తఫా, ఎండీఅలీ, వలస తిరుపతి,వెలగందుల మాధవ్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్ యాదవ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,సద్దాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్కు స్థలంలో దేవాలయ నిర్మాణం

**దేవాలయాల నిర్మాణంతోనే హిందూ సమాజం పునరుద్ధరణ**

**ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**మేడిపల్లి, అక్టోబర్6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీల నేతలకు ప్రజాధనం దోపిడీ, ప్రభుత్వ పార్కుల కబ్జా వంటి వాటిపై ఉన్న శ్రద్ధ మెజారిటీ ప్రజలు నిత్యం అనుసరించే హిందూ దేవాలయాలు వాటి పరిరక్షణపై లేకపోవడం ఆశ్చర్యకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఫీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ప్రియ కాలనీలో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని కాపాడి రామాలయ నిర్మాణం పనులను వై.యస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిధులతో చేపట్టి స్లాబ్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి, ఓబిసి రాష్ట్ర నాయకుడు బస్వరాజు గౌడ్, జైపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గీతరం, స్నేహ మెట్టు మహేందర్, బాలరాజు గౌడ్, మల్లారెడ్డి, శేషగిరి రావు, ప్రభాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రంజిత్, రాజశేఖర్ రెడ్డి, సాగర్ చారి, జగదీష్, మధు, శివ, రాజేందర్ రెడ్డి, మోహన్ యాదవ్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలు.. సేవా కార్యాలయంలో...

# పెరుగుతున్న అవినీతి

**సిద్దిపేట, అక్టోబర్ 6 (నిఘా న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం మాల, మాదిగ కులాలకు సబ్సిడి స్వయం ఉపాధి పథకాలను ఇచ్చి అభివృద్ధి బాటలో తీసుకెళ్లి ఆదుకోవాలని ప్రత్యేక నిధులను కేటాయించి రాష్ట్రంలో ఆయా జిల్లాల షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం శాఖకు అప్పగిస్తే, వాటిని లబ్ధి దారుల వద్దకు చేరకుండానే చేతివాటం చూపిస్తున్న ఉన్నంతాధికారులు ఒకరకమైతే, కంప్యూటర్ ఆపరేటర్లుగా ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారు మరో రకంగా వ్యవహరిస్తున్నారని బలమైన ఆరోపణలు వెలువడుతున్నాయి. కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తు దారుల పట్ల బాధ్యతగా వ్యవహరించవలసిందిపోయి నిర్లక్ష్యం వహిస్తూ, తీసుకున్న దరఖాస్తులను సకాలంలో ఆన్ లైన్లో నమోదు చేయకుండా చెప్పులరిగేలా తింపుకుంటున్నారని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. దరఖాస్తులను ఇచ్చి యేండ్లు గడచిన వాటిని ఆన్ లైన్ చెయ్యకుండా బుట్టపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. షెడ్యూల్ కులాల సేవా కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వయం సహాయక ఋణాలను ఇచ్చి బాసటగా నిలవాలని, డెయిరీ, బోర్ డ్రిల్లింగ్, వంటివి ఉచిత సబ్సిడి పథకాలు రైతులకు ఇస్తే, నిరుద్యోగులకు






ఎకనామికల్లి సపోర్టెడ్ స్కీమ్ లు కిరణ, ఫుట్ వేర్, ఇంటర్నెట్, కుటీర పరిశ్రమల వంటివెన్నో వివిధ షాపులను ఏర్పాటు చేసుకొనుటకు నిరుద్యోగులు బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకొని, సబ్సిడి ఋణాలకోసం జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం శాఖలో దరఖాస్తులు చేసుకుంటే, కంప్యూటర్ ఆపరేటర్లు విధులు సక్రమంగా నిర్వర్తించకుండా సెల్ ఫోన్లో యూట్యూబ్, రిల్స్, వాట్సప్ చాటింగ్ లతో సమయాన్ని వృదాచేసి మా దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల బ్యాంకు అధికారులు బదిలీపై వెళ్లిపోవడంతో సబ్సిడి ఋణాలను మేము సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. విసుగుచెంది దరఖాస్తులను అక్కడే వదిలేసి జిరాక్స్ లే కదా అని మరిచిపోవడంతో, ఇందులో కొంతమంది అధికారులు షెడ్యూల్ కుల సంఘాల నాయకులతో చేతులు కలిపి, అసలైన లబ్ధిదారుల జాబితాలో నకిలీల పేర్లను చేర్చి బ్యాంకు లింకేజితో సంబంధం లేకుండా తర్డ్ పార్టీ కింద లక్షల రూపాయలను ఎకనామికల్లి సపోర్టెడ్ స్కీమ్ ను, ఎంటర్ ప్రైజెస్ బిల్లులతో దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన దరఖాస్తు దారులు.

## పుంగనూరులో చిన్నారిది హత్యనే

**బాధిత కుటుంబానికి**

**25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి**



**రాయచోటి, అక్టోబర్ 6(నిఘా న్యూస్):** పుంగనూరు చిన్నారి హత్య దుర్ఘటన అత్యంత బాధాకరమని, ఇలాంటి అవమానీయ ఘటనలు సర్వసభ్య సమాజం తలదించుకునే చర్య అని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా, పుంగనూరుకు చెందిన చిన్నారి కుటుంబానికి మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షుబ్లీతో పాటు సమితి సభ్యులు పరామర్శించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ మాట్లాడుతూ వారం రోజుల క్రితం కనిపించకుండా పోయిన చిన్నారి నాలుగు రోజుల క్రితం నీటి నిల్వ గుంటలో శవంగా తేలడం, అభం, శుభం తెలియని ఏడేళ్ళ చిన్నారి మృతి చెందిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా, దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీసిందని, ఫలితంగా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఘటపై స్పందించి నిరసన తెలుపడం జరిగిందని తెలిపారు. చిన్నారి మృతిపై పోలీసు యంత్రంగం వేగంగా స్పందించి నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, అలాగే పోలీసు యంత్రాంగం, ప్రముఖ వైద్యుల బృందం కలిసి పోస్ట్ మార్టం రిపోర్టులో చాలా స్పష్టంగా చిన్నారిపై ఎటువంటి అత్యాచారం జరుగలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఇతర కారణాలతో చిన్నారి హత్యకు గురైతే, దాన్ని కూడా జగన్ రాజకీయాలకు వాడుకోవడం చూస్తూంతే సర్వసభ్య సమాజం తల దించుకునే విధంగా ఉందని, ఈ అంశంపై వైకాపా నాయకులు ముస్లిం సమాజానికి, చిన్నారి కుటుంబానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సమితి అధ్యక్షులు డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు షుబ్లీతో పాటు, సమితి గౌరవ సలహాదారులు ఇంతియాజ్ అహమద్, గపూర్, ఇఫ్తేకార్ జమాల్, సగీర్, అన్వర్, సిద్ధిఖ్, హబీబ్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో దొంగల చేతివాటం

- **అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద సెల్ ఫోన్లు, నగదు చోరీ**
- **బందోబస్తు లేకపోవడంతో రెచ్చిపోతున్న దొంగలు**



**అంబర్‌పేట, అక్టోబర్ 6(నిఘా న్యూస్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్ పేట మహంకాళి దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుండడంతో దొంగలు చేతివాటాన్ని ప్రదర్శిస్తూ చోరీలకు తెగబడుతున్నారు. ఉత్సవాల సందర్భంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి, కుంకుమార్చన, పుష్పార్చన పూజల్లో పాల్గొనేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు దేవాలయానికి వస్తున్నారు. దీంతో ఉదయం సాయంత్రం దేవాలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది. ఇదే అదనుగా దొంగలు దేవాలయం పరిసరాలు తచ్చాడుతూ అమ్మవారిని దర్శించుకునే సమయంలో, ప్రదక్షిణలు చేసేటప్పుడు భక్తుల జేబుల్లోంచి సెల్ ఫోన్లు, నగదును తస్కరిస్తున్నారు. మూడు రోజుల క్రితం రెండు సెల్ ఫోన్లు, నగదు చోరీకి గురవడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం వద్ద భక్తుల రద్దీ పెరిగి చోరీలు జరుగుతున్నప్పటికీ పోలీసులు ఇక్కడ బందోబస్తును ఏర్పాటు చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో దొంగలు రెచ్చిపోయి చోరీలకు తెగబడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ బందోబస్తు ఉంటే దొంగతనాలు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ దేవాలయం వద్ద ఒక్క కానిస్టేబుల్ కూడా కనిపించడం లేదని వారు అంటున్నారు. అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు సైతం పోలీస్ బందోబస్తు కోసం వినతి పత్రాన్ని అందజేసినప్పటికీ, శరన్నవరాత్రులు ప్రారంభమై ఐదు రోజులు అవుతున్న ఇంతవరకు దేవాలయ పరిసరాల్లో బందోబస్తు కానరావడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి దేవాలయం వద్ద పోలీస్ పికెట్ ను ఏర్పాటు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భవిష్యత్తు కోసం... భౌగోళిక వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాలి

**దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొ. ఎం.వేదకుమార్**

**ఘనంగా అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే-2024**



**హైదరాబాద్, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే-24 సందర్భంగా 'జియో హెరిటేజ్ ట్రయల్' టాక్ ఆన్ జియో డైవర్సిటీ'ని నగరంలోని ఫక్రుద్దీన్ గుట్ట(ఖాజా హిల్స్)లో దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొ. వేదకుమార్ మణికొండ అధ్యక్షతన నిర్వహించారు. దెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు కమతం మహేందర్ రెడ్డి, డైరెక్టర్(రిటైర్డ్), రామోజు హరగోపాల్, కొత్త తెలంగాణ చరిత్ర బృందా చక్కిలం వేణుగోపాల్ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్(రిటైర్డ్) జి.ఎస్.ఐ.సోమా రామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్,(రిటైర్డ్), హైడ్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ ఎఆర్.రామ్ రాజ్, హైడ్, సకీనా, సేవ్ రాక్స్, జనాబ్ జాజిర్ హుస్సేన్, సభ్యుడు, సాలార్జంగ్ మ్యూజియం, వేముగంటి మురళీకృష్ణ, కెటిసిబి, శోభాసింగ్, కార్యదర్శి, ఎఫ్.బి.హెచ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.వేదకుమార్ మాట్లాడుతూ ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 సం.నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డేను నిర్వహిస్తున్నామని అన్నారు. దక్కన్ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ గొప్ప భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పాండవుల కొండ(పాండవుల గుట్ట)ను మాత్రమే జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించాయన్నారు. ఇప్పటికీ తెలంగాణలో మరెన్నో ప్రదేశాలు ఇలాంటి గుర్తింపుకు అర్హమైనవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ప్రసాద్, మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొ.వై.సుభాష్ రెడ్డి, రెయిన్ వాటర్ హార్వెస్ట్ నిపుణుడు జనబ్ మహమ్మద్ అఫ్జల్, జనాబ్ ఇలియాస్ ఖాన్, సేవ్ నయాఖిల్లా, లయన్ ఎస్.ధనుంజయ, పి.నరహరి, కృష్ణ, మహమ్మద్, ఒమర్ అలీ, మహమ్మద్. సర్ఫరాజ్, బస్వరాజ్, అప్ప, ఎస్.వెంకట నారాయణ, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ డైరెక్టర్ కట్టా ప్రభాకర్, ఆక్స్ ఫర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూలు డిపో మంజూరు పట్ల కాంగ్రెస్ హర్షం

**50 కోట్లు కేటాయించినందున ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



**వేములవాడ, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** వేములవాడ కేంద్రంగా యార్న్ (నూలు) డిపోను ఏర్పాటు చేసి 50 కోట్ల నిధులను కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందుకు కృషి చేసిన మంత్రులు బట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. రాజన్న ఆలయం ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లు మాట్లాడుతూ యార్న్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం వ్యక్తం అవుతుందని తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని, ఇక వారి కష్టాలు తీరనున్నాయని వారన్నారు. వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని సుమారు 30వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనున్నదని, చెప్పారు. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా వారి ఉపాధి లభిస్తుందన్నారు. మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. దసరా కానుకగా నూలు డిపోను మంజూరు చేసి 50కోట్ల నిధులను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణంలో... ప్రజలు భాగస్వామ్యం కావాలి

**నిర్మాణ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాధ**



**గార్ల, అక్టోబర్ 6(నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రతో నిర్మించబోయే సినిమాలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని చిత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాధ విజ్ఞప్తి చేశారు.ఆదివారం విశ్వ న్యాయ వాద కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది.తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాల చరిత్రను చిత్రంలో ఎక్కించనున్నట్లు ఆయన తెలిపారు.గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా వెంకటరెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం,తోట కొండలరావు, ముద్దోదు నరేష్ తదితరులు సహాయ నిర్మాతలుగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సమావేశంలో చిత్ర సహాయ నిర్మాతల జిల్లా చైర్మన్ గుగులోత్ సక్రు,న్యాయవాది విశ్వ జంపాల, కమిటీ కార్యదర్శి గిన్నారపు మురళి తారక రామారావు, ఐ.ఎన్.టి యు.సి నాయకులు దికొండ రాము,సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ఆర్టిస్టు ఎట్టి రాము,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి కృష్ణ గౌడ్, కత్తి సత్యం గౌడ్, మీగడ శ్రీనివాస్, కామన్ శ్రీనివాస్, అంకెపాక కిరణ్ కుమార్,ఇమ్మడి వెంకన్న, బాదం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం





**పోటీలను ప్రారంభించిన కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి**

**కర్నూలు, అక్టోబర్ 6 (నిఘా న్యూస్):** కర్నూలు జిల్లా సి.బెలగల్ పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలుర క్రీడా మైదానంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఏడవ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. 18జిల్లాల నుంచి హాజరైన ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించే ప్రసంగిస్తూ తమ నియోజకవర్గంలో 18 జిల్లాలతో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించడం ఇదే మొదటి సారి అని ఈ విషయంలో తాము ఎంతో సంతోషంగా ఉన్నామని తెలిపారు. సుదూర జిల్లాల నుంచి కూడా ఈ పోటీలకు హాజరవడం షూటింగ్ బాల్ పేరు మీద ఉన్న ఆసక్తి కారణమని అది సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీల్లో కూడా రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైన తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది జి. శ్రీధర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. మరో అతిథిగా హాజరైన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ప్రసంగిస్తూ మారుమూల ప్రాంతంలో కూడా షూటింగ్ బాల్ అభివృద్ధి కోసం రాష్ట్రస్థాయిలో షూటింగ్ బాల్ పోటీలను నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఉండదని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు తెలిపారు. మరో అతిథిగా హాజరైన జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలుజరగడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మెంబర్ చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ బలరాం, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రామాంజనేయులు, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణయ్య , ప్రధాన కార్యదర్శి పరశు రాముడు, కోశాధికారి విజయ్ కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ ఉదయ్ కిరణ్, పోటీల నిర్వహకుడు రాఘవేంద్ర, ప్రభాకర్ యాదవ్, తదితరులతో పాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న సుంకన్న మధుబాబు నాయుడు సుభాన్ భాష విజయభాస్కర్ రెడ్డి కిరణ్ కుమార్ తేదేపా నాయకులు గోవిందు ధనుంజయ, బాలాజీ, చికెన్ ఈరన్న , కేశవులు వోలి లక్ష్మన్న వీరేష్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ లడ్డూతో... ఢిల్లీకి చేరుకున్న కొలను శంకర్ రెడ్డి



**బాలాపూర్, అక్టోబర్6 (నిఘా న్యూస్):** బాలాపూర్ గణనాథుని లడ్డూను వేలం పాటలో 30.1 లక్షలకు కైవసం చేసుకున్న కొలను శంకర్ రెడ్డి పవిత్రమైన గణనాథుని లడ్డును దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అందించడానికి లడ్డుతో ఢిల్లీకి చేరుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ లడ్డూను ప్రధాని మోదీకి అందజేసి, బాలాపూర్ గణనాథుని లడ్డూను ప్రపంచ ఖ్యాతి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఆయనతో పాటు గాజుల మధు, శ్రీనివాస్, నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్ లు వెళ్ళారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com